ప్రజాశక్తి

శుక్రవారం 2 డిసెంబరు 2022 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

4న రాష్ట్రపతి పర్యటన

ఏర్పాట్లను పరిశీలించిన జిఎడి ప్రిన్సిపల్ సెక్రటరీ ముత్యాల రాజు

ప్రజాశక్తి - పెనమలూరు : ఈనెల 4న జరిగే రాష్ట్రపతి పర్యటనను అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిఎడి ప్రిన్సిపల్ సెక్రటరీ ముత్యాలరాజు అధికారులను ఆదేశించారు. కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఎమ్మెల్సీ తలశిల రఘురాంలతో కలిసి గురువారం పెనమలూరు మండలంలో పోరంకిలోని మురళీ గార్డెన్స్‌లో రాష్ట్రప్రభుత్వం నిర్వహించే సివిక్ రిసెప్షన్ కార్యక్రమ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ముత్యాలరాజు మాట్లాడుతూ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ఆదివారం ఉదయం 10.15 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆమెకు స్వాగతం పలికిన అనంతరం నేరుగా పోరంకి - నిడమానూరు రోడ్డులోని మురళీ రిసార్ట్‌కు చేరుకుంటారని తెలిపారు. ప్రోటోకాల్ సమస్యలు ఏర్పడకుండా చూడాలని సూచించారు. వెన్యూ వద్ద వివిఐపిలకు గ్రీన్‌రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఒక్కో గ్రీన్‌రూమ్‌కు ఇన్చార్జులను నియమించాలన్నారు. సెక్యూరిటీ ఏర్పాట్లు పగడ్బందీగా చేయాలన్నారు. పార్కింగ్ ప్రదేశాలను గుర్తించి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్, ప్రోటోకాల్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి, అడిషనల్ డైరెక్టర్ శర్మ, ఎఎస్‌పి రామాంజనేయులు, ఆర్డీవోలు, రెండు జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న ముత్యాల రాజు, తలశిల, కలెక్టర్లు రంజిత్ బాషా, డిల్లీరావు తదితరులు

పటిష్ట ఏర్పాట్లు : ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

రాష్ట్రపతి పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము పర్యటన సందర్భంగా చేపడుతున్న ఏర్పాట్లపై కృష్ణా, ఎన్‌టిఆర్, చిత్తూరు, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్‌కలెక్టర్లతో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.జవహర్ రెడ్డి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి కలెక్టర్ ఎస్ డిల్లీరావు, జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిల్లీరావు మాట్లాడుతూ ఈనెల 4న ఉదయం 8 గంటలకు ఢిల్లీ నుండి బయలు దేరి 10.15 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారన్నారు. అక్కడి నుండి నేరుగా తాడిగడప పురపాలక సంఘ పరిధిలోని పోరంకి మురళి రిసార్టులో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

అనంతరం రాజ్ భవనకు చేరుకుని, రాష్ట్రపతి గౌరవార్థం గవర్నర్ మాననీయ భిశ్వభూషణ్ హరిచందన్ ఇచ్చే విందులో పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 2:30 గంటలకు కార్యక్రమాన్ని ముగించుకుని గన్నవరం విమనాశ్రయానికి వెళ్లి అక్కడి నుండి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం వెళతారని తెలిపారు. రాజ్‌భవన్లో జరిగే కార్యక్రమాలపై రాజ్‌భవన్ అధికారులతో సమన్వయం చేసుకుని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని వివరించారు.

అవగాహనే ఎయిడ్స్ నివారణకు మందు

ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మల్లాది

ప్రజాశక్తి - విజయవాడ : అవగాహనతోనే ఎయిడ్స్ వ్యాధిని నివారించవచ్చునని, 2030 సంవత్సరం కంటే ముందుగానే ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ రహిత రాష్ట్రంగా ఆవిర్భవించడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు మల్లాది విష్ణు అన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ - వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రపంచ ఎయిడ్స్ నివారణా దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. హెచ్‌ఐవీ, ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడం, నివారణలో పాలు పంచుకుంటానని అందరిచేత మల్లాది విష్ణు ప్రమాణం చేయించారు. ఈ ఏడాది థీమ్ అయిన సమానత్వం కోసం, "అసమానతలను అంతం చేయడానికి ఏకమవుదాం" అనే ప్రచార కార్యక్రమాన్ని ఆయన తొలి సంతకం చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ ఎయిడ్స్ నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయన్నారు. హెచ్‌ఐవీ-ఎయిడ్స్ అవగాహన, నియంత్రణ కోసం రూపొందించిన పోస్టర్లను ఆయన విడుదల చేశారు. అనంతరం గిరిజన సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో ఆరుగురు వ్యాధిగ్రస్తులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్ లను మల్లాది విష్ణు అందజేశారు.

భారీ ర్యాలీ

ముందుగా ఏలూరు లాకులు శోభన్ బాబు విగ్రహం దగ్గర నుండి తుమ్మలపల్లి కళాక్షేత్రం వరకూ 'ప్రపంచ ఎయిడ్స్ దినం ర్యాలీ'ని ఏపీ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.యస్.నవీన్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఏలూరు లాకుల వద్ద ప్రారంభమైన ర్యాలీ హనుమాన్ పేట, పాత గవర్నమెంట్ హాస్పిటల్ మీదుగా తుమ్మలపల్లి కళాక్షేత్రానికి ఈ ర్యాలీ చేరింది.

సభలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ఆదర్శనీయులు చింతపల్లి లక్ష్మారాయుడు

సిపిఎం, సిపిఐ రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు, జెల్లి విల్సన్

ప్రజాశక్తి - గన్నవరం : గన్నవరం ప్రాంతంలో పేద, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కషిచేసిన కమ్యూనిస్టు ఉద్యమ నాయకులు చింతపల్లి లక్ష్మారాయుడు ఆదర్శనీయులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర నాయకులు, మాజీ ఎంఎల్‌సి జెల్లి విల్సన్ అన్నారు. గన్నవరం మండలం బుద్ధవరం గ్రామంలో చింతపల్లి లక్ష్మారాయుడు కుటుంబ సభ్యుల సౌజన్యంతో నూతనంగా నిర్మించిన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా జరిగింది. లక్ష్మారాయుడు కుమారులు నాగభూషణరావు, పాపారావు ఈ కళ్యాణ మండపాన్ని ప్రారంభించారు. సిపిఎం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు వి.శ్రీనివాసరావు, కె.రామకృష్ణ పాల్గొన్నారు. చింతపల్లి లక్ష్మారాయుడు కుటుంబ సభ్యులు, గన్నవరం ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీమోహన్, జెల్లి విల్సన్, ఐలాపురం వెంకయ్య, ముద్రబోయిన వెంకటేశ్వరరావు గ్రామపెద్దల విరాళాల ద్వారా వచ్చిన రూ.50 లక్షలతో దీనిని నిర్మించారు. అనంతరం సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై.నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో వై.వెంకటేశ్వరరావు, జల్లి విల్సన్ మాట్లాడుతూ లక్ష్మారాయుడు ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమం నుండి క్రియాశీలకంగా పార్టీ పనిచేశారని గుర్తుచేసుకున్నారు. పుచ్చలపల్లి సుందరయ్య, చండ్ర రాజేశ్వరరావు తదితరులతో ఆత్మీయ అనుబంధం కలిగిన ఆదర్శ కమ్యూనిస్టు అన్నారు. లక్ష్మారాయుడు సోదరుడు చింతపల్లి పాపారావు పిన్న వయసులోనే (మిగతా 6లో)

వైసిపిలో అంతర్గత పోరు

- మైలవరంపై మంత్రి జోగి కన్ను
- పెడన నుంచి మార్పునకు లాబీయింగ్
- పార్టీ పెద్దలకు తలనొప్పిగా నేతల తీరు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

ఉమ్మడి కృష్ణా జిల్లా అధికార పక్షం వైసిపి నేతల్లో అంతర్గత పోరు ఆ పార్టీ పెద్దలకు తల నొప్పిగా మారింది. ప్రత్యేకించి ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో ఇది తీవ్ర రూపం దాల్చుతున్నట్లు ఆ పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. మైలవరం అసెంబ్లీ నియోజకవర్గం శాసనసభ్యుడు వసంత వెంకట కష్ణ ప్రసాద్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అండదండలు మెండుగా ఉన్నప్పటికీ ఉమ్మడి జిల్లా నేతల అంతర్గత కుమ్ములాటల కారణంగా పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చర్చ సాగుతోంది. మరో వైపు 2024 సార్వత్రిక ఎన్నికలకు శ్రేణులను సన్నద్ధం చేస్తోంది. ఈ నేపథ్యంలో పార్టీ అధిష్టానం తనకు పార్టీ టికెట్ నిరాకరించాలని నిర్ణయించుకుంటే వచ్చే ఎన్నికల ప్రచారానికి కూడా దూరంగా ఉండేందుకు ఆయన స్వచ్ఛందంగా ముందుకొచ్చే అవకాశం ఉందని చర్చించుకుంటున్నారు. ఇదే సమయంలో మంత్రి జోగి రమేష్ మైలవరం స్థానం ఆశిస్తున్నట్లు సమాచారం. తన నియోజకవర్గాన్ని పెడన నుంచి మైలవరానికి మార్చాలని గహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ముఖ్యమంత్రితో లాబీయింగ్ చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇదిలా ఉంటే వైసిపి ప్రభుత్వం ఇటీవల చేపట్టిన గడప గడపకు కార్యక్రమం సమీక్షా సమావేశంలో మైలవరంకు సంబంధించి ఎమ్మెల్యే కష్ణ ప్రసాద్ పేరును సూచించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ప్రజలను, ఓటర్లను సందర్శించడం ప్రారంభించాలని ఎమ్మెల్యేకు చెప్పినట్లు తెలిసింది. అయితే కొందరు వ్యక్తులు పార్టీ నాయకత్వానికి తప్పుడు సమాచారం అందిస్తున్నారని తన అనుచరుల వద్ద వాపోయినట్లు సమాచారం. ముఖ్యమంత్రి తీసుకునే ఏ నిర్ణయమైనా అంగీకరించేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తన అనుచరుల వద్ద ప్రస్తావించినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై కష్ణప్రసాద్ తండ్రి, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు తీవ్ర వ్యాఖ్యలు కలకలం రేపాయి. ఇవి ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌కు మరింత ఇబ్బందులకు గురిచేసే అవకాశం ఉందని ఆ పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు. అయితే ప్రభుత్వంపై విమర్శలు చేయడానికి మాజీ మంత్రి కారణమేమిటో తెలియనప్పటికీ, కష్ణ ప్రసాద్ తన తండ్రి వ్యాఖ్యలను తప్పుబట్టారు. అమరావతిపై వ్యాఖ్యలు, రాష్ట్ర మంత్రివర్గంలో ఒక నిర్దిష్ట సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం, యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కు ఎన్టీఆర్ పేరును రాష్ట్ర ప్రభుత్వం తొలగించడంపై తన తండ్రి చేసిన విమర్శలను ఆయన ఖండించారు. అయితే ఇటీవల జరిగిన మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణలో కష్ణ ప్రసాద్‌కు కేబినెట్ బెర్త్ వస్తుందని ఆశించిన వసంత నాగేశ్వరరావు తన కుమారుడిని చేర్చుకోకపోవడంతో నిరాశ చెందినట్లు సమాచారం. ఇదిలా ఉంటే 2024 ఎన్నికల సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో నేతల మధ్య అంతర్గత పోరు, ప్రభుత్వంపై వ్యతిరేక వ్యాఖ్యలు తలనొప్పిగా మారే ప్రమాదం ఉందని ఆ పార్టీ పెద్దలు ఆలోచనలో పడినట్లు సమాచారం. మరోవైపు మాజీ ఎంఎల్‌ఎ జ్యేష్ట రమేష్ బాబు ఏ పార్టీ అయినా స్థానికులకే టికెట్ ఇవ్వాలనే నినాదాన్ని ముందుకు తెస్తున్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలను విరమించుకోవాలి

- భవన నిర్మాణ కార్మికుల ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా నిరసనలు

ప్రజాశక్తి-విజయవాడ

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పని చేయించి ,పెండింగ్ క్లయిమ్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ నిర్మాణ కార్మికుల ఆల్ ఇండియా డిమాండ్స్ డే సందర్భంగా కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్వ్యంలో దేవినగర్ మూడు వంతెనల సెంటర్‌లో గురువారం నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిర్వర్యం చేయాలని, పథకాలు ఆపివేయాలని రాష్ట్ర ప్రభుత్వం చేసిన కార్మిక వ్యతిరేక ఆలోచనలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్లు జారీ చేయడం దారుణమన్నారు. సిఎం వై.యస్. జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ బోర్డులోని నిధులను వై.ఎస్సా.ఆర్ బీమా పేరుతో రూ"830 కోట్లు, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ పేరుతో రూ"450 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం తరలించిపోయిందని, బోర్డు ద్వారా ఇచ్చే పథకాలను అపేసిందని అన్నారు. మిగిలి ఉన్న నిధులను కూడా తీసుకోవాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందన్నారు. ఇది దుర్మార్గమైన చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సెంట్రల్ సిటీ ఉపాధ్యక్షులు యం.బాబురావు మాట్లాడారు. ఈ నిరసన కార్యక్రమంలో బిల్డింగ్ రంగం నగర నాయకులు జి.గోవిందు,కె.రాజేష్ ,సింహగిరీష్, వంగపాడు శంకర్, తిరుపతయ్య , బిల్డింగ్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన తెలిపారు. **పజాశక్తి-పెనుగంచిప్రోలు:** మండల సిఐటియు అధ్యక్షుడు దారా నాగేశ్వరావు ఆధ్వర్యంలో గురువారం పాత సినిమా సెంటర్ వద్ద భవన నిర్మాణ కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నాయని విమర్శించారు. కార్మికుల పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గోవిందరాజులు, రామారావు, నరసింహారావు, తిరుపతిరావు, ఎస్కే హుస్సేన్ పలువురు కార్మికులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి - రెడ్డిగూడెం :** కష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో రెడ్డిగూడెం లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. భవన నిర్మాణ కార్మికుల జిల్లా కార్యదర్శి పిల్లి నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్షల మంది కార్మికులు భవన నిర్మాణ రంగం ద్వారా ఉపాధి పొందుతున్నారని, కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు ఏ. వెంకటేశ్వర రావు,రెడ్డిగూడెం మండల అధ్యక్షులు కొండపల్లి పరమేశ్వర రావు, కే సుబ్బారావు, టీ మారేశ్వర రావు, బి రామకష్ణమాచారి, కష్ణారెడ్డిలతో పాటు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని నిరసన తెలియజేశారు. **ప్రజాశక్తి-నందిగామ** భవన నిర్మాణ కార్మికుల ఆల్ ఇండియా డే సందర్భంగా నందిగామలో సిఐటియు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు పథకాలను నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో రద్దు చేయాలని డిమాండ్ చేశారు నిర్మాణరంగంలో వాడే మెటీరియల్ ధరలు తగ్గించాలన్నారు. ఇసుక ఉచితంగా సర్ప్రైజ్ చేయాలి పని కల్పించాలన్నారు. బిల్డింగ్ వర్కర్ సీనియర్ నాయకులు బొక్క రాము, మార్పాక శీను బాబు, కారేపల్లి రాము, మేదర ఆనందరావు, మార్పాకు పుల్లయ్య, జమ్ముల సంగమేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి - తిరువూరు :** తిరువూరు మండల బి ల్డింగ్ వ ర్కర్స్ యూనియన్ (సిఐటి యు) ఆధ్వర్యంలో నాయకులు, కార్మి కులు స్థా నిక జంట సినిమాహాళ్ల సెంట ర్ లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు నిర్వీర్యం చేయటానికి నిరసి స్తూ నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో . సిఐటియు సీనియర్ నాయకుడు ఎస్వీ.భద్రం, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ యూని యన్ అధ్యక్ష, కార్యదర్శులు కామాల రామారావు, మేనుగు వెంకట రామా రావు, పింగళి శ్రీనివాసరావు, షేక్ రసూ ల్ ,షేక్ ఈసూబు, సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, నాయకులు ఆకుల రవి పాల్గొ న్నారు.

విజయవాడలో...

పెనుగంచిప్రోలులో..

నందిగామలో...

రెడ్డిగూడెంలో...

తిరువూరులో...

రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు : వసంత

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాదు అన్నారు. రెడ్డిగూడెం, రంగాపురం గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్ళు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే వారి ధాన్యం విక్రయించాలన్నారు. 75 కిలోల బస్తా ధాన్యం సాధారణ రకానికి రూ.1530లు, గ్రేడ్ ఏ రకపు ధాన్యానికి రూ.1545 లను కనీస మద్దతు ధరగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఒక క్వింటాకు (100కేజీలు) ధాన్యం సాధారణ రకానికి రూ.2040లు, గ్రేడ్ ఏ రకపు ధాన్యానికి రూ.2060 లను కనీస మద్దతు ధరగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. అధికారులు, సిబ్బంది రైతులకు అందుబాటులో వుండి సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం అన్నేరావుపేటలో వైఎస్ఆర్ జలసిరి పథకం కింద రైతులకు ఉచితంగా బోర్లు వేయించే పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని 11,15, 18, 21 వార్డులలో రోడ్డు, పైప్ లైన్ నిర్మాణ పనులకు గురువారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణంలో శాసనసభ్యులు సామినేని ఉదయభాను సూచనలతో సుమారు 35 లక్షల రూపాయలతో రోడ్డు, పైప్ లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రానున్న వారం రోజుల్లో మరిన్ని అభివద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తామన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, వైఎస్సార్సీపీ పట్టణ యువజన విభాగం అధ్యక్షులు ఆవాల భవాని ప్రసాద్, కౌన్సిలర్లు వట్టేం మనోహర్, గెల్లా సంధ్యారాణి, ఇర్రి నరసింహారావు, సంగేపు బుజ్జి బాబు, పెరం శైదేశ్వర రావు, నకిరికంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ప్రజాశక్తి-నందిగామ : రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేయడానికి వైసీపీ శ్రేణులు సిద్ధం కావాలని ఎంఎల్‌సి మొండితోక అరుణ్ కుమార్ పిలుపు నిచ్చారు. నందిగామ మండలంలోని పల్లగిరి గ్రామంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల బూత్ కన్వీనర్లతో గురువారం నిర్వహించారు. శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను మరింత బలంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లే విధంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కోరారు. ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, మండల పార్టీ కన్వీనర్ నెలకుదిటి శివ నాగేశ్వరరావు, ఎంపీపీ అరిగెల సుందరమ్మ పాల్గొన్నారు

కుట్టుమిషన్లు అందజేత

ప్రజాశక్తి-మైలవరం : మహిళల ఆర్థిక స్వావలంబనకు స్వయం ఉపాధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని కీర్తిరాయునిగూడెంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి సహకారంతో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 49 మహిళలకు గురువారం కుట్టు మిషన్లు, ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యతనిస్తూ అన్ని పథకాలను మహిళల పేరుతోనే అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. విదేశాల్లో పని చేస్తూ మన దేశంలోని పేదల అభ్యున్నతికి సేవలందిస్తున్న ఎన్నారైలకు ట్రస్ట్ సభ్యులను అభినందించారు. మదర్ తెరెసా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షురాలు కోయ సుధా, ఎంపీపీ ప్రసన్న రాణి, జడ్పిటిసి తిరుపతిరావు, సర్పంచ్ బోర్ర శోభనాద్రి తదితరులు పాల్గొన్నారు.

సుబాబుల్ రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-నందిగామ ఎన్టిఆర్ జిల్లాలో సుబాబులు రైతుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎపి రైతు సంఘాల నాయకులు గురువారం నందిగామ వ్యవసాయ మార్కెటింగ్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సుబాబులు రైతులకు ప్రభుత్వం ఒప్పందం ప్రకారం టన్నుకు రూ.4200 ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎఎంసిల నియంత్రణలో ట్రేడర్స్, పేపరు కంపెనీలు సుబాబులు కర్ర కొనుగోళ్ళు చేయాలని, లారీ కిరాయిలు కంపెనీలు భరించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ట్రేడర్స్, పేపరు కంపెనీలు రైతులను దోచుకుంటూ రోజుకో ధర నిర్ణయిస్తున్నారని, తక్షణమే ట్రేడర్స్, దళారీ వ్యవస్థను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా సుబాబులు కర్ర కొనుగోళ్ళు చేయాలని, తక్షణమే మార్కెట్ కమిటీ అధికారులు స్పందించి పేపరు కంపెనీలు,ట్రేడర్స్ తో సమావేశం ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో సుబాబులు రైతుల ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో రైతు సంఘాల నాయకులు చనుమోలు సైదులు, చుండూరు సుబ్బారావు, యర్రా శ్రీనివాసరావు,కటారపు గోపాల్, వాసు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ ఎఎంసి కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘాల నాయకులు

జడ్జి ఉద్యోగ విరమణ సన్మాన సభ

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ అడిషనల్ జడ్జి జేసు రత్న కుమార్ న్యాయసేవలు ప్రశంసనీయమని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి జడ్జి జేసు రత్న కుమార్ పదవీ విరమణ సన్మాన సభ కోర్టు ప్రాంగణంలో జరిగింది. నందిగామ 16వ కృష్ణాజిల్లా అదనపు న్యాయస్థానం జిల్లా జడ్జి వి. శ్రీనివాసరావు, సీనియర్ కోర్టు సివిల్ జడ్జి వి.లక్ష్మీ రాజ్యం, జూనియర్ సివిల్ జడ్జి సి.రమణారెడ్డి , నందిగామ సిఐ కె.సతీష్, ఎన్ పోర్సు మెంటు సిఐ ఇంధ్రజిత్, నందిగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు కన్నెకంటి జీవరత్నం, మాజీ మంత్రి, ఎంఎల్‌సి డొక్కా మాణిక్యా వరప్రసాద్, పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు పాల్గొని జడ్జి జేసు రత్న కుమార్ సేవలను కొనియాడారు. పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు, ప్రముఖులు పాల్గొని ప్రసంగించారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామంలో పలు అభివృద్ధి పనులకు నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు బుధవారం శంకుస్థాపన చేశారు. నాడు-నేడు పథకం ద్వారా 16 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనం, జలజీవన్ మిషన్ పథకంలో ఇంటింటికీ కుళాయి కనెక్షన్ కోసం 6 లక్షల రూపాయలు వ్యయంతో తాగునీటి పైపులైన్ ఏర్పాటు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీటి సరఫరాకు ప్రభుత్వం కషి చేస్తుందన్నారు. యంపిపి షేక్ మలక్ బషీర్, వైస్ ఎంపిపి వెలగలేటి మాధవి, గ్రామ పంచాయతీ సర్పంచ్ బుడ్డి విజయలక్ష్మి, యంపిడిఓ కె బాల శంకరరావు, కార్యదర్శి కనగాల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట

జగ్గయ్యపేటలోని బలుసుపాడు రోడ్డులో మండల బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో గురువారం అగ్రహారం గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుల కొరకు ఉచితంగా ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను శాసనసభ్యులు సామినేని ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కార్మికులకు అనేక పథకాలను కల్పిస్తుందని దానిని కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన చిల్లకల్లు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిల్లింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శివప్రసాద్, ఉపాధ్యక్షులు కర్ల జోజి, అంబులెన్స్ దాత షేక్ ఖాజా, కార్మిక విభాగం అధ్యక్షులు గోగుల వెంకయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి పోతిపాక వెంకటేశ్వర్లు, చిల్లకల్లు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వావిల్లా యాదగిరి, అనుబంధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

'కళ్యాణమస్తు' అందజేత

ప్రజాశక్తి -తిరువూరు

కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తిరువూరు పాల శీతల కేంద్రం పరిధిలో గల తెలంగాణ రాష్ట్రం సరిహద్దు ఖమ్మం జిల్లా, తల్లా డ మండలంలోని కలకొడిమ రైతుకు కళ్యాణమస్తు పథకాన్ని మేనేజర్ టి. సాంబశివమూర్తి గురువారం అందజేశారు. గ్రామ పాల ఉత్పత్తిదారుల సంఘంలో సభ్యుడైన బి.విజయరాజు కుమార్తె శిరీష వివాహం సందర్భంగా కష్ణా మిల్క్ యూనియన్ అందజేసే కళ్యాణమస్తు పథకం కింది 20 వేల రూపాయలు విలువ గల గోల్డ్ కాయిన్‌ను పంపి ణీ చేశారు. ఈకార్యక్రమంలో సంఘ అ ధ్యక్షులు జి.ఐతంరాజు, పాలకవర్గ సభ్యులు, పాలఉత్పత్తి దారులు, తదిత రులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాశక్తి-చల్లపల్లి : రాజకీయ నేత, తాడేపల్లి గ్రామ వాస్తవ్యులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ సతీమణి వసుమతి సంస్మరణ దినోత్సవ సందర్భంగా గురువారం స్థానిక సీయోను వృద్ధాశ్రమంలో వద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు శీలం భాస్కర్ రావు, పరుచూరి సుభాష్ చంద్రబోస్ యూత్, కుంపటి సుబ్బారావు యూత్ పాల్గొన్నారు.

బెల్టుషాపులతో పేదల జీవితాలు దుర్భరం

ప్రజాశక్తి-కోడూరు : కోడూరు మండల పరిధి లోని వి.కొత్తపాలెం, మాచవరం గ్రామాలలో కృష్ణా జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు తలశిల స్వర్ణలత ఆధ్వర్యంలో మాటమంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వి.కొత్తపాలెం ఎస్సీకాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని తెలిపిన ముఖ్యమంత్రి నేడు గ్రామాలలో బెల్ట్ షాపుల ద్వారా కల్తీ మద్యాన్ని అమ్ముకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా అధికారంలోకి రాకముందు చెప్పిన మాటలు నెరవేర్చే విధంగా ప్రభుత్వం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బండే కనకదుర్గ, రాష్ట్ర అంగన్వాడీ అధికార ప్రతినిధి సుంకర లక్ష్మి, జిల్లా అధికార ప్రతినిదులు పాలపర్తి పద్మజ, మల్లంపాటి విజయలక్ష్మి, పాలడుగు వినీల మైనేని ఇందిరా పాల్గొన్నారు.

పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలి

- బయోటెక్నాలజీ ల్యాబ్‌ల ప్రారంభోత్సవంలో విసి చంద్రశేఖర్

బయోటెక్నాలజీ ల్యాబ్‌లు ప్రారంభిస్తున్న విసి చంద్రశేఖర్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : అన్ని అధునాతన సదుపాయాలతో నిర్మించిన ల్యాబుల ద్వారా మంచి పరిశోధనలు నిర్వహించి విద్యార్థులు ఉన్నత స్థానాలు అధిరోహించాలని కృష్ణా యూనివర్శిటీ వైస్ ఛాన్సిలర్ ఆచార్య కె.బి.చంద్రశేఖర్ ఆకాంక్షించారు. కృష్ణా యూనివర్శిటీ బయో సైన్సస్ బయోటెక్నాలజీ నూతన లాబ్స్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. సైన్స్ విద్యార్థులు మరింతగా ఈ ల్యాబులను వినియోగించుకోవటం ద్వారా మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. బయోసైన్స్ బయోటెక్నాలజీ లాబ్స్ కు జగదీశ్ చంద్రబోస్, వెంకి రామకృష్ణన్, హరగోబింద ఖురానా పేరిట నామకరణం చేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ రెక్టార్ డి.సూర్య చంద్రరావు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ మారుతీ, బయోసైన్సస్ బయో టెక్నాలజీ అధ్యాపకులు సుశీల, బ్రహ్మాచారి, సురేష్, మాధురి, స్వరూప, కిషోర్, ఇతర అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

'ఇదేం కర్మ' కరపత్రాల విడుదల

ప్రజాశక్తి-గన్నవరం

వైయస్సార్ ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న భారాలను ఎండగట్టడమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు పనిచేయాలని ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు అన్నారు. డిసెంబర్ 2వతేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టబోవు 'ఇదేం కర్మ -మన రాష్ట్రానికి' అనే కార్యక్రమం మన నియోజకవర్గంలో నిర్వహణ, విజయవంతం చేయడం గురించి గన్నవరం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమై కరపత్రాలను విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దయాల రాజేశ్వర రావు, గొడ్డళ్ళ చిన రామారావు ఆరుమల్ల వెంకట కష్ణారెడ్డి ప్రధాన కార్యదర్శులు పుట్టా సురేష్ , ఆళ్ల హనూక్ క్లస్టర్ ఇన్చార్జిలు జూపల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు దావాజీగూడెం హైస్కూల్ విద్యార్థుల ఎంపిక

విద్యార్థులతో హెచ్‌ఎం

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్రస్థాయి అండర్-18 కేటగిరిలో ఖోఖో పోటీలకు తమ పాఠశాలనుండి నలుగురు విద్యార్థులు ఎంపికైనట్లు దావాజీ గూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురువారం తెలిపారు. మైలవరంలో జిల్లాస్థాయి ఎంపికకై జరిగిన పోటీలలో తమ పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు వి.సుబ్రహ్మణ్యం, ఎస్.కె.సుల్తాన్, ఎస్.సాయి చరణ్ తేజా, జి.వెంకటేశ్వర్లు తమ అసమాన క్రీడానైపుణ్యం ప్రదర్శించటంతో కష్ణాజిల్లా జట్టుకు ఎంపికయ్యారన్నారు. త్వరలో కర్నూలు జిల్లా నంద్యాలలో జరుగు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కష్ణాజిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన తెలిపారు. ఇంతటి ఉత్తమ శిక్షణనిచ్చి పాఠశాల పేరుతో పాటు జిల్లాపేరును కూడా రాష్ట్రస్థాయికి తీసుకెళ్ళిన తమ పాఠశాల వ్యాయామోపాధ్యాయులైన దాసరి శ్రీహర్ష ను, షేక్ మీరాసాహెబ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ రామారావు, పాఠశాల కార్యదర్శి రమణ, పాఠశాల సిబ్బంది అభినందించారు.

వ్యకాస మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కోడూరు : ఈనెల 8వ తేదీన జంగారెడ్డిగూడెం జరిగే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర 29వ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజసంఘాల నాయకులు కోరారు. కోడూరులోని ప్రజా సంఘాల కార్యాలయంలో మహా సభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పోలాబత్తిన మోహన్ రావు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెంలో డిసెంబర్ 8న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. అంద్రజు శంకర్రావు, కొప్పనాతి తాతయ్య, మెండు కృష్ణారావు, కోపనాతి రాజశేఖర్, దొవారి రాజు పాల్గొన్నారు.

డివి రావు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డలోని జీవిత బీమా సంస్థలో డెవలప్మెంట్ అధికారిగా ధోనే వెంకటేశ్వ రరావు (డివి రావు) సేవలు అభినందనీయమని పలువురు వక్తలు కొనియాడారు. డివి రావు బుధవారం ఉద్యోగ విరమణ చేయగా ఆయనను అభినందించే కార్యక్రమం ఏఎస్ ఆర్ ఫంక్షన్ హాలులో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ వ్యాపార రంగంలో ముందు పీఠిన నిలబడటానికి ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు. ఏజెంట్లను ప్రోత్సహించడం ద్వారా ఎక్కువ పాలసీలు సేకరించారన్నారు. బ్రాంచి అభివృద్ధిలో డివి రావు పాత్ర ప్రముఖమైనదని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన కు 60 ఏళ్లు ఉండడంతో షష్టిపూర్తి కార్యక్రమం కూడా నిర్వహించారు. డివి రావు దంపతుల చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని గజమాలతో దృశ్చాలు వాలు, పూలదండలతో ఎల్ఐసి అధికారులు, ఉద్యో గులు, ఏజెంట్లు ఘనంగా సత్కరిం చారు. ఎల్ఐసి బ్రాంచ్ మేనేజర్ ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించారు. గుడివాడ ఎల్ఐసి మేనేజర్ ఏబీవీ సత్య నారాయణ, ఎస్సి, ఎస్టి అసోసియేషన్ నాయకులు శోభన్ కుమార్, రిటైర్డ్ డెవలప్మెంట్ అధికారి కే.ఆదినారాయణ, ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.నిరంజనరావు, ఏబీఎన్ శేషగిరి, ఎడిబి బ్యాంక్ అధికారి రాజులపాటి ప్రసాద్, డెవలప్మెంట్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే 'గడపగడపకూ మనప్రభుత్వం'

వృద్ధురాలి సమస్య తెలుసుకుంటున్న వంశీ

ప్రజాశక్తి-గన్నవరం : ప్రజా సమస్యలు పరిష్కరిం చేందుకే గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ అన్నారు. బుధవారం గన్నవరం పట్టణంలోని ఒకటవ సచివాలయ పరిధిలో ఉన్న ఉపాధ్యాయ నగర్, రాయ నగర్ ఏరియాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలను పలకరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగారు. ఓ వృద్ధురాలిని ఆయన పలకరించి ఏమైనా సహాయం కావాలా అని అడిగారు వంశీ.. సార్ పింఛన్ వస్తుంది, పిల్లలు కొంత ఇస్తున్నారు తనకే విధమైన సహాయం వద్దు కానీ డ్రైనేజీలు రోడ్లు వేయించి మా సమస్యలు తీర్చవు అని కోరుకుంది. రాయ నగర్ ఉపాధ్యాయ నగర్ ఏరియాలో తారు రోడ్లు వేయడంతో పాటు పక్కా డ్రైనేజీల నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని, ముందుగా పంచాయితీ తన వంతు బాధ్యతగా పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. పింఛన్ రావడం లేదని చెప్పిన పలువురికి వెంటనే పింఛన్ వచ్చేలా చేయాలని మండల స్థాయి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, జడ్పిటిసి ఎలిజబెత్ రాణి, సర్పంచ్ సౌజన్య, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, ఎంపీటీసీ మద్దినేని వెంకటేశ్వరరావు, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, పంచాయతీ ఇంచార్జ్ కార్యదర్శి బాపూజీ, వైసీపీ మండల అధ్యక్షులు పడమట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పోలీసు ఉద్యోగాలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-చల్లపల్లి : ప్రముఖ రాంకి స్వచ్ఛంద సేవా సంస్థ పోలీసు ఉద్యోగార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తుందని ఆ సంస్థ అధ్యక్షుడు ఎంవి రామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్యామ్ ఇనిస్టిట్యూట్ సాంకేతిక సహకారంతో పోలీస్ కానిస్టేబుల్ సబ్ ఇన్స్పెక్టర్స్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు రాష్ట్రంలో విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, బాపట్ల, మాచర్ల, మచిలీపట్నం, చల్లపల్లి, ఒంగోలు, విశాఖపట్నం, తిరుపతి కేంద్రాలలో ఈనెల 10వ తేదీ ఉదయం 10 గంటలకు ఉచిత శిక్షణకు అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హత సాధించిన 300 మంది యువతీ యువకులకు గుంటూరు జిల్లా పెదపరిమిలో సంస్థ ఆవరణలో శిక్షణఇస్తారని తెలిపారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి మెటీరియల్ అందిస్తారన్నారు. మరో 500 మందికి ఆన్లైన్లో శిక్షణ ఇస్తారని వివరించారు. పూర్తి వివరాలకు 9390502057లో సంప్రదించాలని తెలిపారు.

మాజీ సర్పంచ్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-కోడూరు

మాచవరం గ్రామ దశ దిశ మార్చిన ఘనత జరుగు కరుణామయికే దక్కుతుందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం కోడూరు మండలం మాచవరం గ్రామంలో మాజీ సర్పంచ్ జరుగు కరుణామయి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండలి మాట్లాడుతూ సర్పంచ్ గా జరుగు కరుణామయి చేసిన సేవలు అనిర్వచనియం అని, తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలలో సిమెంట్ రోడ్లకోసం వచ్చిన నిధులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసిన సర్పంచ్ కరుణామయి అని కొనియాడారు. ఈ కార్యాక్రమంలో తెలుగుదేశం పార్టీ కష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, తెలుగుదేశం పార్టీ కోడూరు మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, మాచవరం గ్రామ కన్వీనర్ కూరాకుల శివయ్య, కూరాకుల శివప్రసాద్, జరుగు శ్రీను పాల్గొన్నారు.

అనధికార ఫస్ట్ ఎయిడ్ సెంటర్ సీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని డోకిపర్రు గ్రామంలో పద్మ సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ పేరుతో ప్రైవేట్ వైద్యం చేస్తున్న తిన్నవల్లి శ్రీనివాసరావు ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌పై గురువారం గుడివాడ జోన్ డ్రగ్స్ఇన్స్పెక్టర్ డాక్టర్ జె బాలు, విజయవాడ జోన్ 2 డ్రగ్స్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్ మూర్తి దాడులు నిర్వహించారు. ఎటువంటి డ్రగ్ లైసెన్స్ లేకుండా అక్కడ కలిగి ఉన్న మందులను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

శేషాద్రిరావు కళాశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

జవహర్‌లాల్ టెక్నాలజికల్ యూనివర్సిటీ కాకినాడ వారు వివిధ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన యూనివర్సిటీ టీం ఎంపిక ప్రక్రియలో తమ కళాశాల విద్యార్థిని విద్యార్థులు యూనివర్సిటీ టీంలకు ఎంపికయ్యారని స్థానిక శేషాద్రి రావు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి ఎస్ ఎన్ ఆర్ వి ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీ విభాగంలో పి భాను ప్రకాష్ ఎంపిక కాదా ఈనెల 11 నుండి 16 వరకు బెంగళూరు సిటీ యూనివర్సిటీ బెంగుళూరులో జరుగు దక్షిణ భారత అంతర్ విశ్వ విద్యాలయ పోటీలలో పాల్గొంటారన్నారు. కబడ్డీ పురుషుల విభాగంలో ఆర్ యువరాజ్ ఈనెల 7 నుండి 9 వరకు బెంగళూరు సిటీ యూనివర్సిటీలో జరుగు పోటీలో పాల్గొంటారన్నారు. కబడ్డీ మహిళా విభాగంలో కే అనిత ఈనెల 21 నుండి 24 వరకు అమిత్ యూనివర్సిటీ చెన్నై లో జరుగు పోటీలు పాల్గొంటారన్నారు.. బాస్కెట్బాల్ పురుషుల విభాగంలో ఆర్ శ్రీరామ్ ఈనెల 27 నుండి 31 వరకు ఎస్ ఆర్ ఎస్ యూనివర్సిటీ చెన్నైలో జరుగు పోటీల్లో పాల్గొంటారన్నారు. బాస్కెట్బాల్ మహిళా విభాగంలో ఎం దుర్గాంజలి, జే సంధ్య, డి సూక్ష్మ, మద్రాస్ యూనివర్సిటీలో మొదటి వారంలో జరిగి పోటీల్లో పాల్గొంటారని, వాలీబాల్ మహిళ విభాగంలో కే అనిత, సిహెచ్ సూక్ష్మ, ఈనెల 27 నుండి 31 వరకు ఎంజి యూనివర్సిటీ కొట్టాయం కేరళలో జరుగు పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను వ్యాయామ అధ్యాపకులు ఎం శివశంకర్, వెంకటేష్ పూజితలను కళాశాల యాజమాన్యం చైర్మన్ డాక్టర్ వి నాగేశ్వరరావు, ప్రెసిడెంట్ వి సుబ్బారావు, సెక్రెటరీ వి సత్యనారాయణ, కో సెక్రెటరీ వి రామకష్ణ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి కోదండరామారావు తదితరులు అభినందనలు తెలిపారు.

'హింసలేని సమాజ నిర్మాణానికి కృషిచేయాలి'

ప్రజాశక్తి-భవానీపురం: హింస లేని సమాజ నిర్మాణానికి అందరూ కృషిచేయాలని 44వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు రత్నకుమారి అన్నారు. హింసా వ్యతిరేక దినోత్సవాల సందర్భంగా గురువారం రాయల్ విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఐద్వా ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నకుమారి మాట్లాడుతూ నేడు సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. మద్యంకు, మత్తు మందులకు బానిసలైన యువకులు ఆ మత్తులో మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవరిస్తూ, అత్యాచారాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మహిళల రక్షణ కోసం కఠినమైన చట్టాలు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సేఫ్ ఆర్గనైజింగ్ సభ్యురాలు శేషారత్నం మాట్లాడుతూ ఆడ, మగ బేధం సమానంగా పెంచాలన్నారు. ఐద్వ పశ్చిమ నగర కమిటీ అధ్యక్షురాలు కె.శేషుమణి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా రాయల్ పబ్లిక్ స్కూల్, జిఎన్ఆర్ హైస్కూల్‌లో విడివిడిగా బాలికల కోసం సెమినార్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పశ్చిమ నగర కార్యదర్శి గాదె ఆదిలక్ష్మి, సభ్యులు విక్రమ్ లక్ష్మీ, వి.స్వప్న, రాయల్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ నారాయణరావు, పద్మావతి, జిఎనఆర్ స్కూల్ టీచర్ రమణ పాల్గొన్నారు.

7న భవానీల కలశ జ్యోతుల ఊరేగింపు

ప్రజాశక్తి-వన్‌టౌన్: భవానీ దీక్షలను పురస్కరించుకుని ఈ నెల 7వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు కలశజ్యోతి ఉత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఓ భ్రమరాంబ గురువారం తెలిపారు. అమ్మవారి దేవస్థానం తరపున శ్రీ శృంగేరీ శారదా పీఠ మహా సంస్థాన పరిపాలితులైన శ్రీ శివరామకృష్ణ క్షేత్రం సత్యనారాయణపురంలో పూజలు నిర్వహించి అనంతరం శ్రీ అమ్మవారి రథం సాయంత్రం ఆరు గంటలకు భవానీలు కలశ జ్యోతులతో ఊరేగింపుగా బయలుదేరి ఊర్వశి సెంటర్, శైలజా థియేటర్, అలంకార్ సెంటర్, ఏలూరు రోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, ఫ్లైఓవర్, వినాయక గుడి, రథం సెంటర్, కనకదుర్గా నగర్, శ్రీ మల్లికార్జున మహామండపం పక్కన గల పాత మెట్ల మార్గం గుండా కొండపైకి చేరుకుంటారని తెలిపారు. దుర్గమ్మను దర్శించుకునేందుకు ప్రముఖ చిత్రనటులు తనికెళ్ల భరణి గురువారం ఆలయానికి వచ్చారు. ఆయనకు వేదపండితులు స్వాగతం పలికారు. ఇఓ భ్రమరాంబ అమ్మవారి దర్శనం కల్పించి, ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

200 మంది కార్మికులకు వైద్యపరీక్షలు

ప్రజాశక్తి-విజయవాడ: పారిశుధ్య కార్మికులకు గురువారం మెడికల్ క్యాంప్ జరిగింది. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జరిగిన సదర్ మెడికల్ క్యాంప్‌ను ఆంధ్ర హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిభిరం జరిగింది. శిబిరాన్ని తొలుత సిఎంఒహెచ్ డాక్టర్ పి రత్నావళి ప్రారంభించారు. 200 మంది కార్మికులకు వైద్యసేవలు అందించారు. ముఖ్యంగా కార్మికులకు బిపి, షుగర్, గుండె పరీక్షలు, గైనిక్ విభాగము సంబంధించిన పరీక్షలు చేశారు.

భవన నిర్మాణ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి పిల్లి నరసింహారావు అన్నారు. నిర్మాణ కార్మికుల ఆల్ ఇండియా డిమాండ్స్ డే పిలుపులో భాగంగా బెంజిసర్కిల్ వద్ద భవన నిర్మాణ కార్మికుల నిరసన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 2.50 లక్షల మంది భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డారన్నారు. భవన నిర్మాణ కార్మికులకు ఆసరాగా ఉన్న సంక్షేమ బోర్డులో ఉన్న నగదును వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. సంక్షేమ బోర్డును అమలులోకి తీసుకురావాలని వేల్ఫేర్ బోర్డులో పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే లబ్ధిదారుని ఖాతాలో నగదు జమచేయాలన్నారు. బిల్డింగ్ మెటీరియల్‌ను తగ్గించి ఉచితంగా ఇసుకును ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వి.బి.రాజు, బి.బెనర్జీ, దుర్గారావు పాల్గొన్నారు. అనంతరం గురునానక్ కాలనీ చిప్పింగ్ వర్కర్స్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అప్పలస్వామి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నరసింహారావు

ఎయిడ్స్ నివారణపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఎయిడ్స్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని ప్రముఖ వైద్యులు, ఐఎంఎ జాతీయ మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.సమరం అన్నారు. కెబిఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహనా సదస్సును గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఎయిడ్స్ పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. హెచ్ఐవి సోకిన తరువాత వెంటనే దాని ఉనికి రక్తపరీక్షల్లో కనబడదన్నారు. మూడు దశల్లో వ్యాధి తీవ్రత పెరుగుతుందన్నారు. కేవలం రక్తమార్పిడి, లైంగిక చర్యలతోనే ఈ వ్యాధి వ్యాప్తి ఉంటుందన్నారు. ప్రస్తుతం ఎయిడ్స్ వ్యాధి తీవ్రతను శరీరంలో తగ్గించటానికి అనేక మందులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ముఖ్యంగా వ్యాధి వచ్చిన తరువాత సైతం సుదీర్ఘకాలం జీవించి ఉన్నవారున్నారన్నారు. ఎయిడ్స్ రహిత సమాజం కోసం విద్యార్థులు పాటుపడాలన్నారు. కేబీఎన్ కళాశాల అనేక సామాజిక చైతన్యవంతమైన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి వలన సమాజం తీవ్రంగా ప్రభావితమవుతుందన్నారు. వ్యాధి సోకిన వ్యక్తి కుటుంబం ఆర్థిక సమస్యలతో సతమతమై చాలా ఇక్కట్లపాలైన సంఘటనలు అనేకం ఉన్నాయన్నారు. అనంతరం డాక్టర్ సమరం పవర్‌పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవోలు వి.శేషగిరిరావు, జె.పాండురంగారావు, డి.పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంచికచర్ల:** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కంచికచర్ల ప్రభుత్వ హాస్పిటల్ వద్ద అమ్మ సర్వీసెస్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ, సిబిఒ అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ మధురిమ, డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్వైజర్ ఎం.బిక్షాలు, అమ్మ సర్వీస్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు ఎం శివలక్ష్మీ, అమ్మ సిబీఓ సభ్యురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం:** స్థానిక డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల ప్రాంగణంలో జరిగిన అవగాహనా కార్యక్రమంలో డాక్టర్ మోహన్‌రావు ట్రస్ట్ హాస్పిటల్ డైరెక్టర్ మామిడి సీతారామారావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మహబాష, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జాఫర్ సాదిక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మస్తాన్‌వలి, నాగుల్ మీరా పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మైలవరం:** మైలవరం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్జి సిరీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముల్లంగి రవికుమార్, ప్రభుత్వాసుపత్రి వైద్యులు రామారావు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** పట్టణంలో పలు ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ప్రభుత్వ వైద్య నిపుణులు డాక్టర్ హర్ష జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట విశ్వభారతి డిగ్రీ కాలేజ్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీలో కళాశాల ప్రిన్సిపల్ కెఎన్ రమేష్, ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతిరావు, కళాశాల ప్రతినిధులు పి.రాజీవ్, రంగాపురం నాగేశ్వరరావు, నారాయణరావు పాల్గొన్నారు. శకుంతలమ్మ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసి విభాగాలు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ ఆళ్ల హరీష్, ఎస్‌జిఎస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసరావు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జగ్గయ్యపేట శాఖ చైర్మన్ జి.వి.మహేష్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-నందిగామ:** కష్ణ వెన్నెల మహిళా సొసైటీ స్వచ్ఛంద సంస్థ, ఐసిటిసి, సిహెచ్‌సి హాస్పిటల్ సిబ్బంది ఆధ్వర్యంలో నందిగామ గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సీతారావమ్మ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, డాక్టర్ స్నేహ, రమ్య తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ సమరం

నందిగామలో మానవహారం

వృద్ధులకు పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్‌లో గురువారం పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బి.సత్యబాబు పాల్గొని వృద్ధులకు పింఛన్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రకరకాల కారణాలతో పింఛన్లు తొలగించడం అన్యాయమన్నారు. అటువంటి వారికి న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ నిబంధనలు సడలించాలని కోరారు. నెల రోజులకు ఒక మారు కొత్త పెన్షన్లు మంజూరు చేసే విధానం తీసుకురావాలని కోరారు. ఒంటరి మహిళ పెన్షన్ వయోపరిమితి 35 సంవత్సరాల విధానాన్ని కొనసాగించి వారికి న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు రాజు, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టాటా ఎఐఎ ఇన్సూరెన్స్‌తో మెడిక్స్ భాగస్వామ్యం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: వేగంగా వృద్ధి చెందుతున్న జీవిత భీమా కంపెనీలలో ఒకటైన టాటా ఏఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ ఇపుడు మెడిక్స్ భాగస్వామ్యంతో క్రిటికల్ ఇల్‌నెస్‌కు సంబంధించిన సేవలను కూడా అందిస్తున్నట్లు టాటా లైఫ్ ఇన్సూరెన్స్ సీఈవో నవీన్ టి.ఒక ప్రకటనలో తెలిపారు. 300 మంది ఫిజీషియన్లు, 4వేలకు మందికిపైగా వైద్య నిపుణులతో పటిష్టంగా ఉన్న వైద్య నిర్వహణ సంస్థ మెడిక్స్‌తో భాగస్వామ్యంచేసుకోవడం ద్వారా అన్ని రకాలైన ఇన్సూరెన్స్ వైద్య సేవలను అందించేందుకు వీలు కలుగుతుందన్నారు. తమ సేవల ద్వారా తీవ్రమైన అనారోగ్య సమస్యలను కూడా పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈసేవలకు అర్హత కలిగిన జీవిత భీమా పాలసీలను టర్మ్, సేవింగ్స్, పెన్షన్ ప్లాన్ పాలసీదారులకు కాంప్లిమెంటరీగా అందిస్తున్నట్లు తెలిపారు.

కిడ్నీ బాధితునికి పింఛను అందజేత

ప్రజాశక్తి-వన్‌టౌన్: 51వ డివిజన్‌కు చెందిన పట్నాల హరీష్ కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి మంజూరైన పింఛన్ రూ.10 వేలు కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్ గురువారం అందజేశారు. అనంతరం యువకుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్య, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు.

ఈ గవర్నెన్స్ పట్ల అవగాహన అవసరం

పాలిటీ అండ్ గవర్నెన్స్ పుస్తకావిష్కరణలో కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఈ గవర్నెన్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని, గుడ్ గవర్నెన్స్‌పై పుస్తకాలు చాలా అరుదుగా ఉంటాయని, శరత్ చంద్ర అకాకమి పుస్తకాన్ని రూపొందించడం అభినందనీయమని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి రూపొందించిన ' పాలిటీ అండ్ గవర్నెన్స్ టెక్ట్సు పుస్తకం 'ను గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్‌హాల్ నందు కలెక్టర్ డిల్లీరావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యుపిఎస్‌సి సివిల్స్ పరుఈక్షలో పాలిటీ సబ్జెక్టు ఎంతో కీలకమైందని, అడ్మినిస్ట్రేషన్‌లో కూడా భారత రాజ్యాంగంపై పట్టు ఎంతో అవసరమని తెలియచేశారు. మారుతున్న ఐఎఎస్ పరీక్షా విధానాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు తమ ప్రిపరేషన్ స్ట్రాటజీని మార్చుకుంటూ కృషి చేయాలని అన్నారు. ఎక్కువ మంది తెలుగు విద్యార్థులు అఖిలభారత స్థాయిలో ఐఎఎస్, గా చూడాలని అనుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా సివిల్స్‌కు ప్రిపేరయ్యే విద్యార్థులకు ఎప్పటికపుడు కొత్త కొత్త విషయాలను తెలుసుకోవాలని, విద్యార్థుల కోసం అప్‌డేట్ చేస్తూ పుస్తకాలు అందించడం అభినందనీయమని తెలిపారు. శరత్ చంద్ర ఐఎఎస్ అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ తోట శరత్ ంద్ర మాట్లాడుతూ కలెక్టర్ డిల్లీరావు గారి ఆధ్వర్యంలో కొత్తగా ఏర్పడిన ఎన్‌టిఆర్ జిల్లాలో పలు అభివృద్ధి పథకాలను ప్రారంభించారన్నారు. డిల్లీరావుగారు సివిల్ సప్లయ్ డైరెక్టర్‌గా అనంతపూర్‌కి జాయింట్ కలెక్టర్‌గా వినూత్నమైన పద్ధతులను అమలుపరచారన్నారు. ఐఎఎస్ కవాలనుకునే వారికి కలెక్టర్ డిల్లీరావు ఒక ప్రేరణ అని ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సివిల్స్ సిద్ధమయ్యే విద్యార్థుల కోసం ఎప్పటికపుడు తాము వివిధ సబ్జెక్టులలో నూతన పుస్తకాలను రూపొందిస్తామని అందులో పాలిటీ అండ్ గవర్నెన్స్ పుస్తకాన్ని డిల్లీరావు చేతుల మీదుగా ఆవిష్కరించినందుకు ఆనందంగా ఉందన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయం అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి-వన్‌టౌన్: కొత్తపేటలోని శ్రీ సత్యభామ రుక్మిణీదేవి సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం అభివద్ధి పనులను గురువారం ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ డిఇ గోపాలకష్ణ రాజు పర్యవేక్షించారు. స్థపతి సూచించిన మేరకు ఆలయం చుట్టూ ఏ నిర్మాణం చేపట్టాలి, షాపులు నిర్మాణం ప్రధాన ద్వారం, ఉత్తర ముఖ ద్వారం నిర్మాణం, అలాగే గాలి గోపురం నిర్మాణం తదితర అంశాలపై ఆలయ పాలకవర్గ కమిటీతో చర్చించారు. డిఇతో సమావేశం అనంతరం పాలక వర్గ సభ్యులు ఆలయంలో ప్రత్యేకంగా సమావేశమై ఇక జరగాల్సిన కార్యాచరణపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో దేవస్థాన పాలకమండలి అధ్యక్షులు వంజరపు సూర్యరావు, ఉపాధ్యక్షులు సారిపల్లి రాధాకష్ణ, సెక్రటరీ మురిపాల దుర్గారావు, సభ్యులు కోలా ప్రసాద్, దుక్క వేణుగోపాల్, బుర్రా కనకారావు, దేవర సురేష్ బాబు, పల్ల మురళి, ముద్దాడ భాస్కరరావు, నమ్మి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల భవన నిర్మాణ కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-యంత్రాంగం

రాష్ట్రవ్యాప్తంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికుల కోర్కెల దినాన్ని పురస్కరించుకుని కృష్ణాజిల్లాలోని పలు మండల కేంద్రాల్లో గురువారంనాడు ధర్నాలు నిర్వహించారు. గుడివాడ : భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతు స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. యూనియన్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు రేపాని కొండ, బండి శ్రీను, కమిటీ

హనుమాన్‌జంక్షన్‌లో

మచిలీపట్నంలో

పెనమలూరులో

సభ్యులు మూడేళ్ల నారాయణ, అప్పలనాయుడు, షేక్ ఫరూక్ అబ్దుల్లా, అఫీజాలు మాట్లాడారు. ఎమ్మార్వో ఆంజనేయులుకు వినతి పత్రం అందించారు. బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. **మోపిదేవి :** మోపిదేవి మండల తాసిల్దార్ కే నవీన్ కుమార్‌కు కార్మికులు వినతి పత్రం అందజేశారు. మోపిదేవి మండల భవన నిర్మాణ రంగ కార్యదర్శి సిరివెళ్ల రాజశేఖర్, అధ్యక్షులు కంబాల డానియల్, ఉపాధ్యక్షులు కంచర్ల వెంకటేశ్వరరావు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. **బంటుమిల్లి :** తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ బ్యానర్ కే రవి, మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎల్ అజయ్ ఘోష్; కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎండి సమీమ్, బొడ్డు నాగరాజు, నాంగడ్డ నాగబాబు, షేక్ షమీం, తమ్ము సురేష్, కళా చిట్టిబాబు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు. **హనుమాన్ జంక్షన్ :** బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను నిలిపివేస్తూ ఇచ్చిన మెమో 1214 ను వెంటనే రద్దుచేసి, సంక్షేమ పథకా లను అమలు చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చౌటపల్లి రవి అన్నారు. జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బాపులపాడు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. అనంతరం ఎమ్మార్వో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. సిఐటియు బాపులపాడు మండల కార్యదర్శి నల్లి. ఆంజనేయులు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ బాపులపాడు మండల కార్యదర్శి నోచర్ల నాగేశ్వరరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ టౌన్ ప్రెసిడెంట్ వడ్డీ గిరి, ఏసోబు, కాకాని శ్రీను, రమేష్, చింత సూరిబాబు తదితరులు పాల్గొన్నారు. **గన్నవరం :** భవన నిర్మాణ కార్మిక సంఘం గన్నవరం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సిఐటియు మండల అధ్యక్షుడు పిల్లి మహేష్ మాట్లాడారు. తొలుత స్థానిక సిఐటియు కార్యాలయం నుంచి గాంధీ బొమ్మ తీన్ మూర్తి చౌక్ మీదుగా ప్రదర్శన గా తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు పాలడుగు శ్రీమన్నారాయణ, బత్తుల శ్రీనివాసరెడ్డి, నాయకులు పఠాన్ సర్దార్, చెరువు గట్టు ప్రసాద్, బాజీ నాంచారయ్య పాల్గొన్నారు. **మచిలీపట్నంరూరల్ :** రాష్ట్ర వ్యాప్తంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మచిలీపట్నం తాహసీల్దార్ కార్యాలయం నిరసన చేశారు. కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కే గోపాలరావు మాట్లాడుతూ రాజన్న పాలన తీసుకొస్తాన్ని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి సంక్షేమ బోర్డుని రద్ద చేయడానికి పూనుకోవడం దుర్మార్గమన్నారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యకి వినతి పత్రం అందించారు. సిఐటియు కార్యదర్శి జై రావు, మచిలీపట్నం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి ఎంకబాబు ,ఎండి అక్బర్, వి వెంకట్రావు, బి శ్రీనివాస్, రాడ్ బెండింగ్ వర్కర్ శ్రీనివాసరావు, సంజీవరావు, సెంట్రింగ్ వర్కర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. **పెనమలూరు :** బిల్డింగ్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా సంక్షేమ పథకాలను ఆపివేస్తూ ఇచ్చిన మెమో 1214ను రద్దు చేసి సంక్షేమ పథకాలను భవన కార్మికులకు అమలు చేయాలని యూనియన్ నాయకులు అధికారులను కోరారు. గురువారం తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారును కలసి వినతిపత్రం అందజేశారు. యూనియన్ నాయకులు యు. త్రిమూర్తులు, ఖాసీం, పి. సత్యనారాయణ, ఎన్. శాంతిరాజు, ఆదినారాయణ పాల్గొన్నారు.

ఓట్లు తొలగించొద్దని జనసేన ధర్నా

అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలో ఓటు ఉండి నియోజకవర్గం బయట హైదరాబాద్, బెంగళూరు, విజయవాడ లాంటి ప్రదేశాల్లో తాత్కాలికంగా నివసించే వారి ఓట్లు తొలగించొద్దని కోరుతూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం సమర్పించారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి నడుచుకోవాలని ప్రజలకు ఉన్న అనుమానాలను నివృతి చేయాలని జనసేన నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మతి వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, సీనియర్ నాయకులు చిన్నగిరి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు బొప్పన భాను, కటికల వసంత్, అశ్వరావు పాలెం ఉప సర్పంచ్ ఎక్క టి నాగరాజు, అడపా ప్రభాకర్, రాజనాల వీరబాబు, కమ్మిలి వేణు, బచ్చు మురళి, తోట ఆంజనేయులు, గరికపాటి శ్రీను, గుగ్గిలం అనిల్, మండల్ ఉదయ్, పవన్ కళ్యాణ్, పోతన నాగరాజు, తుంగల వేణు, తుంగల నరేష్, అప్పికట్ల భాస్కర్, రేపల్లె రోహిత్ బాలు, గిరీష్, గురువాక మురళి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

కోడూరు : కోడూరు మండలంలోని నరసింహాపురం గ్రామానికి చెందిన దొవారి అవంతికి అతి చిన్న వయసులోనే కిడ్నీలు పాడయ్యాయి. కిడ్నీ చికిత్సకు ఆర్థిక స్తోమత లేక ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. దానిని చూసిన కోడూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, విజయవాడకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు వీరపనేని వంశీ, బండే చరణ్ తేజ్ ఫ్రెండ్ సర్కిల్ కలసి గురువారం నరసింహాపురంలోని దొవారి అవంతి ఇంటికి వెళ్లి రూ.31 వేలు ఆర్థిక సహాయాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు మాట్లాడుతూ దొవారి అవంతి కుటుంబానికి తోడ్పాటు ఇస్తామని ఆమెను హాస్పిటల్‌లో ఎన్నారై దాతల ద్వారా ఉచితంగా చూపించడానికి మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : కైలే

పమిడిముక్కల : గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం నిరంతరం కృషిచేస్తోందని పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని హనుమంతపురం గ్రామంలో రూ.22 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.16 లక్షలతో విలేజ్ హెల్త్ సెంటరు నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం జరిగిన సభకు గ్రామ సర్పంచ్ కలపాల రాంబాబు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కొడమంచిలి మహేష్ మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆశీస్సులతో పామర్రు నియోజకవర్గ శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. సిఎం జగన్ రైతుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శొంఠి వెంకటేశ్వరరావు, కె.వంశీకృష్ణ, బంద్రుపల్లి వెంకటేశ్వరరావు, బాబు, కొడమండలి భూపతిరావు, ఎఇ శరాబందిరాజు, డిఇ తదితరులు పాల్గొన్నారు.

మండలాన్ని ప్రథమస్థానంలో నిలపాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి

జిల్లాలోనే అభివృద్ధి విషయములో మొదటి స్థానంలో పెదపారుపూడి మండలం ఉండాలని ఎంపీడీవో టి. సీతామహాలక్ష్మి అన్నారు. మండలంలోని కొర్నిపాడు పంచాయతీ కార్యాలయం వద్ద వివిధ అభివృద్ధి పనుల విషయమై గ్రామసభను సర్పంచ్ దూడల లోకేశ్వరి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందించడంలో ప్రథమ స్థానంలో ఉండటానికి మండలస్థాయి అధికారులు కృషి ఎంతో ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మల్లికార్జునరావు, వెలుగు ఏపీఎం వసంతరావు, పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అధిక ప్రాధాన్యత : సింహాద్రి

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండలం తెలుగురావుపాలెం సచివాలయంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం జరిగింది. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు గడప గడపకు తిరిగి రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు అందించిన సంక్షేమ పథకాల బుక్ లెట్స్ అందించి గ్రామంలో ఏమైనా సమస్యలున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమంతోపాటు అభివృద్ధిని రెండు కళ్లుగా చూస్తూ ప్రభుత్వం పరిపాలన సాగిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, వైసీపీ మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావ్, వైస్ ఎంపీపీ కుంపటి నాగేంద్రబాబు, పీఏసీఎస్ చైర్ పర్సన్లు గల్లా గిరీష్, తాతినేని వెంకట కృష్ణారావు, ఎడ్లపల్లి బసవయ్య, వైసీపీ నేతలు చిట్టూరి రమేష్, దిరిశం పిచ్చేశ్వరరావు, పడమటి వీరకుమార్, సర్పంచ్ ముళ్లపూడి పట్టాభి రామారావు, తహశీల్దార్ బి.రామానాయక్, ఎంపిడిఒ కె.వి.సుబ్బారావు, ఎస్ఐ కె.శ్రీనివాస్, ఇతర శాఖాధికారులు, పంచాయతీ కార్యదర్శి జి. శ్రీనివాసరావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

సేవలకు ప్రతిరూపం విజ్ఞాన కేంద్రాలు

ఎంబివికె కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ

ప్రజాశక్తి-ఉయ్యూరు

రాష్ట్రవ్యాప్తంగా విజ్ఞాన కేంద్రాలు సేవా కేంద్రాలుగా మారాలని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ అన్నారు. కృష్ణాజిల్లా మహిళా ఉద్యమ నేత కీర్తిశేషులు నాగళ్ళ రాజేశ్వరమ్మ జానకి రామయ్య విజ్ఞాన కేంద్రంలో కుట్టు శిక్షణ(టైలరింగ్) శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంబివికె కేంద్రాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు చదువపై ఆసక్తి కల్గించేలా ప్రోత్సహించటం, వారిలో నిబిడీకృతమైన సృజనాత్మక శక్తులను వెలికితీసేలా బాలోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. మహిళల్లో ఆత్మ విశ్వాసం పెంపొందించటం, వారి హక్కులపై అవగాహనలు కల్పించటం, వివిధ వృత్తుల్లో రాణించేలా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను సైతం ఏర్పాటుచేస్తున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేసేలా పలు సదస్సులు, సెమినార్లు, చర్చాగోష్ఠి వంటి కార్యక్రమాలను ఏర్పాటుచేస్తున్నామన్నారు. వివిధ ప్రవేశ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవగాహన, పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు శిక్షణలు వంటివి ఏర్పాటుచేస్తున్నామన్నారు. కరోనా వంటి విపత్తులు సంభవించినప్పుడు బాధితులను ఆదుకునేందుకు ప్రత్యేక వైద్య కేంద్రాలను కూడా నిర్వహించామన్నారు. బాధితులకు భోజనం, ఇతర వసతి సదుపాయాలు కూడా కల్పించామని వివరించారు. తొలుత నాగళ్ళ రాజేశ్వరమ్మ, జానకి రామయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి డాక్టర్ పి.అరుణకుమారి, డాక్టర్ నీరజ, డాక్టర్ జ్యోతి నివాళు లర్పించారు. విజ్ఞాన కేంద్రాన్ని నిర్మించడంలో పూర్తి సహకారం అందించిన డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ ప్రతి మహిళ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె అభ్యర్థులకు సూచించారు. డాక్టర్ పి.అరుణ కుమారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నీరజ, పి.విజయ, శ్రీనివాస విద్యాసంస్థల డైరెక్టర్ పరుచూరి శ్రీనివాసరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామసత్య కిషోర్, రోటరీ క్లబ్ అధ్యక్షులు వెంకటేశ్వరరావు, కాగిత గోపాలకృష్ణ, సిహెచ్ వి కుటుంబరాజు, నెల్లి రాంబాబు, ఇన్నర్ వీల్ అధ్యక్ష కార్యదర్శులు వాణి, విపుల కుమారి, ఉయ్యూరు విజ్ఞాన కేంద్రం బాధ్యులు కె.శివ నాగేంద్రం, బి.రాజేష్, నిమ్మాది గోపాల్, బి.కీర్తి, బాజీ బాబు, షేక్ ఇస్మాయిల్, పడాల లక్ష్మణరావు, సజ్జా బాల గంగాధర తిలక్, కంభం ప్రభుదాస్, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ జ్యోతి

టిడిపి గోడపత్రికల ఆవిష్కరణ

గుడివాడ : శుక్రవారం నుంచి గుడివాడ నియోజకవర్గంలో జరిగే 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలను పార్టీ నేతలతో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గుడివాడకు పట్టి పీడిస్తున్న వైకాపా నాయకులకు తరమి కొట్టేందుకు ఈ నెల 2నుండి నెల రోజుల పాటు ప్రతి గ్రామం, పట్టణంలో ప్రతి వార్డులో ఇదేం ఖర్మ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ పర్యటనలో ప్రజలు తమ సమస్యలు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ, గ్రామల నాయకులు పాల్గొన్నారు.

అంగన్వాడీ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు మండలంలోని జక్కంచర్ల గ్రామంలో రూ.12 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న అంగన్వాడీ భవనాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మంత్రి జోగి రమేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మండల ప్రజాప్రతినిధుల, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జక్కంపూడి కాలనీలో కనీస సౌకర్యాలు శూన్యం

టిడిపి ఎన్‌టిఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మసాని సుబ్బారావు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : దశాబ్దన్నర కాలంగా వేలాది మంది పేదలు, కూలీలు జీవిస్తున్న జక్కంపూడి జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో మెరుగైన సౌకర్యాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని టిడిపి ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మసాని సుబ్బారావు విమర్శించారు. వాస్తవానికి ఈ కాలనీ భౌతికంగా విజయవాడ రూరల్ పరిధిలో ఉందని, అయితే చాలామంది ప్రజలు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ (విఎంసి) నుండి తరలించబడ్డారని అన్నారు. టిడిపి మేరకు జక్కంపూడి జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని గురువారం ఆయన నిర్వహించారు. ఈసందర్భంగా బొమ్మసాని ఆ కాలనీలో పర్యటించి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ప్రజలకు, వ్యాపారులకు, ఇతరులకు కరపత్రాలను పంపిణీ చేశారు. స్థానిక ప్రజలకు ప్రమాదకరంగా ఉన్న బుడమేరు ప్రధాన డ్రెయిన్‌ను ఆయన సందర్శించారు. సంబంధిత అధికారులు అక్కడ ఎలాంటి నివారణ చర్యలు చేపట్టకపోవడంతో కాలనీ మధ్యలో కాలువ ఎలా ప్రవహిస్తుందో మీడియాకు, స్థానికులకు చూపించారు. అనంతరం నిరుద్యోగం, నిత్యావసర సరుకుల ధరలు, ఇసుక మాఫియా, గంజాయి, మద్యం, నిధుల దుర్వినియోగంపై సర్వే చేశారు. పార్టీ వాలంటీర్లు ప్రతి ఇంటిని సందర్శించి ప్రొఫార్మాను నింపారు. మాజీ కార్పొరేటర్, టీడీపీ మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ ఖాదర్, టీడీపీ నాయకులు జీకే ప్రసాద్, మన్నె రవి, శ్రీను, కాళ్ల సత్యం, ఉప్పు విజయరాజు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాలు ఏర్పాటు చేయాలని వినతి

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ చాత్తాద శ్రీవైష్ణవ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. టి.వి.రమణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ.యశోద శేషగిరిరావు ఆధ్వర్యంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావును కలిసి పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. చాత్తాద శ్రీవైష్ణవులకు కమ్యూనిటీ హాల్, నగరంలో కళాక్షేత్రంలో కవి పండితులు పరవస్తు చిన్నయ సూరి విగ్రహం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కోశాధికారి ఎస్. శ్రీనివాససూరి, జిల్లా సంఘ అధ్యక్షులు టి.పూర్ణయ్య పాల్గొన్నారు.

ఆదర్శనీయులు చింతపల్లి లక్ష్మారాయుడు

(మొదటి పేజీ తరువాయి)

కమ్యూనిస్టు భావజాలం పట్ల ఆకర్షితులై బ్రిటీష్‌వారికి వ్యతిరేకంగా, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పేదలకే భూమి దక్కాలని పోరాడారని అన్నారు. పోలీసుల తుపాకీ గుళ్లకు బలైన అమరవీరుడు పాపారావు, ఆయన బాటలో నడిచిన చింతపల్లి లక్ష్మారాయుడు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. బుద్ధవరం, దావాజీగూడెం గ్రామాల్లో జరిగిన అనేక పోరాటాల్లో లక్ష్మారాయుడు తన వంతుపాత్ర పోషించారని తెలిపారు. ఆయా గ్రామాల అభివద్ధిలోనూ కీలకంగా వ్యహరించారని కొనియాడారు. బుద్ధవరం పంచాయతీలో 50 ఏళ్లపాటు ఎర్రజెండా ఎగిరిందంటే దానికి కారణం లక్ష్మారాయుడేనని గుర్తుచేశారు. ఆయన ఆశయాల బాటలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం అతిథులను లక్ష్మారాయుడు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎంఎల్ఎ డాక్టర్ వంశీమోహన్, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, మాజీ ఎంఎల్ఎ మునునూరు రత్నబోస్, కాంగ్రెస్ నాయకులు వింత సంజీవరెడ్డి, ప్రముఖులు డాక్టర్ మద్దుకూరి విజయ్‌కుమార్, బుద్ధవరం సర్పంచ్ బడుగు బాలమ్మ, మాజీ సర్పంచ్ గండికోట దశరథ రామయ్య, గ్రామపెద్దలు పెద్ద కోటేశ్వరరావు, కొండా వీరాస్వామి, నక్కా రామారావు, సిపిఎం మండల కార్యదర్శి మల్లంపల్లి ఆంజనేయులు, గ్రామ నాయకులు బడుగు మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

పిల్లలందరూ బడిలో ఉండేలా చర్యలు : డిఇఒ రేణుక

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : బాల బాలికలందరూ పనిలో కాకుండా బడిలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎన్టీఆర్ జిల్లా విద్యాశాఖాధికారి సివి రేణుక తెలిపారు. విజయవాడ రూరల్ మండలం జక్కంపూడి వైఎస్ఆర్ కాలనీలో బడి బయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించేందుకు గురువారం చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో ఆమె పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దిల్లీరావు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. బడి బయట దాదాపు 150 మంది పిల్లలకుపైగా గుర్తించారు. వారందరినీ తక్షణమే పాఠశాలలో చేర్చాలని తల్లిదండ్రులను ప్రత్యేకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డిఐ రవికుమార్, ఎంఇఒ ఆదూరి వెంకటరత్నం, వైయస్సార్ కాలనీలోని రెండు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వరరావు, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.3 కోట్లతో అభివద్ధి పనులు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలంలో రూ.3 కోట్ల వ్యయంతో అభివద్ధి పనులు చేపట్టనున్నారు. ఈమేరకు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం తీర్మానించిది. అధికారులు రూపొందించిన అంచనాలను గురువారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ చెన్ను ప్రసన్న కుమారి ప్రకటించారు. రహదారులు, నీరు, తదితరాలకు అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈసమావేశంలో వైస్ ఎం పి పి సురేష్, జడ్‌పిటిసి సువర్ణ రాజు, నాగిరెడ్డి, ఎంపిడిఓ భార్గవి పాల్గొన్నారు.

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

M.V.O.P. No. 503/2015

Between:
1. Somarouthu Prabhu Dora
2. Somarouthu Rathnam
3. Somarouthu Jagadeesh

...Petitioners

AND

Padala Veerada Babu and Others ***...Respondents***

R-2: Panasa Visalakshi, W/o. P.L.Narayana, Hindu, age 40 years, Owner of R.T.C., Hire Bus bearing No. AP 16 TC 3414, R/o. D.No. 37-5-9, Badava Peta, Vijayawada, Krishna Dt., 520004.

...2nd Respondent

పై నంబరు M.V.O.P. లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 09-12-2022 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై M.V.O.P.లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు M.V.O.P.ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కె.సురేష్‌కుమార్

రాజమండ్రి 01-12-2022 — అడ్వకేటు, రాజమండ్రి సెల్:9848965777

---

10 వ తరగతి మార్కుల లిస్ట్ పోయినది

కంచికచర్ల మండలం కంచికచర్ల గ్రామానికి చెందిన నంబూరి చిన్న నరశింహారావు (తండ్రి) సుబ్బారావు కు చెందిన 10వ తరగతి మార్కుల లిస్ట్ పోయినది. 2014 లో యస్ యస్ సి బోర్డు జారీచేసిన మార్కుల లిస్ట్ Sl No. NN 0170183, Regd No 1412129225 గల మార్కుల లిస్ట్ పోయినది. ది.25.11.2022 వ తేదీన కంచికచర్ల లో ఇంటి వద్ద నుండి జిరాక్స్ కోసం బయటకు వెళ్ళి జిరాక్స్ తీయించి ఇంటికి నడిచి వెళ్తుండగా మార్గమధ్యంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో చేతిలో పట్టుకున్న కవర్ నుండి మార్కుల లిస్ట్ జారి పోయినది. పై పేరుతో గల 10 వ తరగతి మార్కుల లిస్ట్ దొరికిన వారు 9550741280 నెంబర్ కు సమాచారం అందించగలరు.

సిఎస్ జవహర్‌రెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ కె.ఎస్.జవహర్ రెడ్డిని రాష్ట్ర విఆర్‌ఒల సంఘం నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎపి విఆర్‌ఒల సంఘం అధ్యక్షుడు కె.అంజనేయకుమార్ (చంటి), ఎ.సాంబశివరావు, జిఆర్-2 నాయకులు అనుపమ తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పారిశుధ్య కార్మికులకు వైద్య శిబిరం జరిగింది. ఈ వైద్య శిబిరంలో ఆంధ్రా ఆస్పత్రి వారు ఉచితంగా వైద్య సేవలందించారు. ఈ శిబిరాన్ని చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.రత్నావళి ప్రారంభించారు. సుమారు 200 మందిపైగా కార్మికులు వైద్య సేవలు పొందారు. బిపి, షుగర్, గుండె పరీక్షలు, గైనిక్ విభాగానికి సంబంధించిన పరీక్షలు చేశారు.

AUCTION NOTICE
IN THE HONOURABLE COURT OF THE XVI ADDITIONAL DISTRICT JUDGE ATNANDIGAMA, KRISHNA (NTR)DISTRICT,
E.P.488/2016 IN A.A.212/2012

Between:
M/s.SHRIRAM TRANSPORT FINANCE COMPANY LIMITED ... DHr
And:
1. M/s. SreeVenkateswara Transport Corporation, Rep by its Partner Mr. bhogadiDurga Prasad
2. Mr. Thotakura Kiran Kumar ... JDr's

SALE OF IMMOVABLE PROPERTY

The General Public/ Interested bidders are hereby informed that in the above E.P. the below mentioned immovable property belonging to Judgment Debtor herein is ordered for Sale in an open court auction, the said auction is to be held on **19-12-2022** in the premises of XVI Additional District Judge at Nandigama, Krishna (NTR) District at **10:30 Am**.

SCHEDULE OF THE PROPERTY

Schedules of Immovable Property belongs to 2nd JDR Purchased Under Sale Deeds No.755/2004 of SRO kanchikacherla.

SCHEDULE :
Krishna District, kanchikacherla S.R.O. &Mandal, Paritala Village and Panchayat in Survey No.409/3, out of AC.1.42 cents an extent of Ac.0.92 Cents of Agricultural Dry land being bounded by
East : Land of K.Pullayya and others
South : Road
West : Land of Mr.Thotakura Kishore Kumar
North : MuruguCaluva

DHR'S Value Rs.20,00,000/-
// BY ORDER //
T.V.V.S.Sarma
ADVOCATES.
Nandigama, Krishna District

VELAGAPUDI RAMAKRISHNA SIDDHARTHA ENGINEERING COLLEGE
Kanuru, VIJAYAWADA – 7 Ph: (0866) 2582333, 2584930
Autonomous – Affiliated to Jawaharlal Nehru Technological University:Kakinada
Approved by AICTE – Estd. 1977, AN ISO 9001 : 2008 Certified Institution
Sponsors: Siddhartha Academy of General & Technical Education, Vijayawada

B.TECH SPOT ADMISSIONS AT 10.00 AM ON 03.12.2022

Vacant seats in 1st B. Tech will be filled by the college at **10.00 AM on 03.12.2022** in the college premises through spot admissions as per the guidelines issued by APSCHE. Candidates have to be present with all the Original certificates, APEAPCET 2022 Rank Card, Hall Ticket along with an amount of **Rs.66,200/-** towards payment of tuition fee. In addition, processing fee is to be paid as prescribed by APSCHE.
Note: 1) All the vacancies are likely to be changed after internal sliding. 2) If the candidates are not available in the specified category, the seats will be offered to other category as per rules. 3) Students who got admission in other colleges are not eligible. 4) As per the guidelines, the students admitted through spot admissions are not eligible for tuition fee reimbursement. 5) The details of vacancies are placed in our website: **www.vrsiddhartha.ac.in**
Vijayawada, Date: 01-12-2022 — Sd/- **SECRETARY & CORRESPONDENT**

PRASAD V. POTLURI SIDDHARTHA INSTITUTE OF TECHNOLOGY
KANURU, VIJAYAWADA- 520 007. Ph: 0866-2581699
AUTONOMOUS & Affiliated to JNT University Kakinada, Kakinada
AICTE approved, NBA accredited and ISO 9001:2008 Certified Institution
Sponsors: Siddhartha Academy of General & Technical Education, Vijayawada

B.TECH SPOT ADMISSIONS
AT 10.30 AM ON 03-12-2022

Vacant seats in 1st B.Tech., after internal sliding, will be filled by the college at **10.30 AM on 03.12.2022** in the College premises through spot admission process as per the guidelines of APSCHE. Candidates have to be present with all the Original Certificates, APEAPCET2022 Rank Card, Hall Ticket along with an amount of **Rs.70,000/-** towards payment of tuition fee. In addition, processing fee is to be paid as prescribed by APSCHE.
Note: (1) As per prescribed rules, vacancies will first be offered to internal candidates and resultant vacancies will be filled through "Spot admissions" 2) If the candidates are not available in the specified category, the seats will be offered to other category as per rules (3) Students who got admission in other Colleges are not eligible. (4) As per the guidelines, the students admitted through spot admissions are not eligible for tuition fee reimbursement (5) Final list of vacancies and category detailswill be placed in college website: **www.pvpsiddhartha.ac.in**
Vijayawada, Date: 01-12-2022 — Sd/- **Dr. K.SIVAJI BABU, Principal**

నోటీసు

మహారాజశ్రీ గుంటూరు 2వ అదనపు జిల్లా జడ్జివారి కోర్టులో

O.S. No. 111 / 2010

ఒంటెద్దు సాంబిరెడ్డి వగైరాలు ...వాదులు
మరియు
కందిమళ్ళ వెంకట్రావు వగైరాలు ...ప్రతివాదులు

టు:
D-5:మండలి రాజేష్,S/o.వెంకటేశ్వరరావు, డోర్.నెం. 61-8/4-12, కోటినగర్, కృష్ణలంక, 4వ లైను, పోలీస్ కాలనీ, విజయవాడ సిటీ, కృష్ణాజిల్లా.
D-8:గద్దం ప్రభాకర్,S/o.వెంకటరావు, మూసపేట, పవర్‌నగర్, అమీర్‌పేట, కె.వి.ఆర్.వెంకటేశ్వర ఆర్‌కేడ్, ఫ్లాట్‌నెం.203, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.
D-9:కొయ్య సుకృతరావు,S/o.లేటు పురుషోత్తం,R/o.8- 283 -4,పటేల్‌రోడ్డు, గుల్జార్ పేట,అనంతపురం, అనంతపురం జిల్లా.
D-10:శౌంఠి వేణు,S/o.కోటేశ్వరరావు,R/o.19/208-2, బేతవోలు, గుడివాడ, కృష్ణాజిల్లా.
D-11:పోక శ్రీనివాసులు,S/o.తిరుపతయ్య,R/o.54-19-23ఎ, యల్.ఐ.సి.కాలనీ, విజయ వాడ, కృష్ణా జిల్లా.

పైనెంబరు దావాలో ప్రతివాదులైన మీకు సమన్లు నిమిత్తం పేపరు పబ్లికేషన్‌ద్వారా తెలియ జేయమని కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున పైన ఉదహరించిన ప్రతివాదులు **ది.14-12-2022**న **ఉ॥గం॥10-30ని॥**లకు పైకోర్టు వారి ఎదుట హాజరై తమకుగల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీపరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది : 14-12-2022.

బి. సాంబశివరావు
వాదులు తరపు అడ్వకేట్, గుంటూరు.

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లాజడ్జి వారి కోర్టులో
కృష్ణాజిల్లా - మచిలీపట్నం
ఎ.ఎస్.నెం. 36/2020

బిట్వీన్ :
జొన్నలగడ్డ శ్రీనివాసులు ... అప్పెలెంటు
మరియు
దివి సుందరయ్య మరియు వగైరాలు ... రెస్పాండెంట్లు

టు :
ఆర్1) దివి సుందరయ్య, తండ్రి : వీరరాఘవులు, డోర్ నెం. 2-86, అవురుపూడి, మొవ్వ మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు అప్పీలులో 1వ రెస్పాండెంటు హాజరు నిమిత్తం ది.06-12-2022నకు వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి యెదుట హాజరై మీ అభ్యంతరములను స్వయముగా గానీ లేదా ప్లీడరుగారి ద్వారా గానీ తెలియజేయగలరు. లేనియెడల మీ పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది :06-12-2022
సిహెచ్.వి.ఫణికేశ్వరరావు
అప్పెలెంటు తరపు అడ్వకేటు, మచిలీపట్నం.

మహారాజ ఫ్యామిలీ కోర్టు మరియు 7వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు :: ఏలూరు

F.C.O.P.No. 46/2021

బిట్వీన్:
శ్రీ గుత్తి వీర వెంకట కృష్ణ **...పిటీషనరు**
మరియు
శ్రీమతి గుత్తి శివగంగ **...రెస్పాండెంటు**

పై నెంబరు గ్రంధములో పిటీషనరు, రెస్పాండెంటును వైవాహిక జీవితంలో పిటీషనరుతో కలిసి కాపురము చేయమని కోరుచూ పై కోర్టులో దాఖలు చేసియున్నారు. దానిపై రెస్పాండెంటు అయిన శ్రీమతి గుత్తి శివగంగ, భర్త: వీరవెంరట కృష్ణ, తండ్రి: లేటు చల్లా రాములు గారు, కేరాఫ్: బత్తుల పార్వతి, సత్రం బావి దగ్గర, కంచికచర్ల, మెయిన్‌రోడ్, కంచికర్ల గ్రామం మరియు మండలం, కృష్ణా జిల్లా, అను వారికి ఏవిధమైన అభ్యంతరములు ఉన్న ఎడల **ది.10-12-2022వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను.** లేని ఎడల మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్పునిచ్చెదరు.

అంబుల వెంకట నారాయణ,
న్యాయవాది, అగ్రిగోల్డ్ అపార్టుమెంటు దగ్గర, పత్తేబాద, ఏలూరు.
ఏలూరు, 29-11-22 — సెల్: 93463 30567

ఎన్ఎంయు గేట్ మీటింగ్

ప్రజాశక్తి-అవనిగడ్డ

ఏపీఎస్ఆర్టీసీ అవనిగడ్డ డిపో నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఎన్ ఎం యు మజ్దూర్ యూనిట్ అసోసియేషన్ విజయవాడ జోనల్ కమిటీ పిలుపుమేరకు గురువారం డిపో గేటు వద్ద డిపో అధ్యక్షులు బాలాజీ అధ్యక్షతన గేట్ మీటింగ్ ఏర్పాటు చేశారు. యూనియన్ రీజినల్ కార్యదర్శి కెవి రావు జోన్ పరిధిలో సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సభ్యులకు వివరించారు. నాలుగు నెలల నుంచి రావాల్సిన ఓటి అలవెన్స్, డేఅవుట్ అలవెన్స్ తదితర 20 అంశాలపై సుదీర్ఘంగా సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. జోనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.రమేష్, సిసిఎస్ డెలిగేట్ బి.సంజీవరావు, డిపో కార్యదర్శి కుమార్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఫొటోలకు సహాయం

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 97 మంది విద్యార్థులకు పరీక్షలకు, ఫైనల్ పరీక్షలకు అవసరమైన పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు గురువారం ఉదయం అవనిగడ్డ శ్రీ రామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం పి జయంతి, ఉపాధ్యాయులు బి కనకారావు, సబ్బినేని సాంబశివరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కోసూరు రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-పెడన

ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా జగనన్న క్రీడా సంబరాలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పెడన నియోజవర్గ స్థాయిలో జరగనున్న క్రీడలను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి తనయుడు జోగి రాజీవ్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెడన మున్సిపల్ చైర్ పర్సన్ బి జి ఎల్ జోష్ణ రాణి గంగయ్య, వైస్ చైర్మన్ ఎండి కాజా, కౌన్సిలర్లు ఉమ్మిటి తనుజ, మెట్ల గోపి, మెట్ల సుబ్రమణ్యం శ్రీ బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివద్ధి కమిటీ చైర్మన్ బట్ట దివాకర్, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు బండారు మల్లికార్జున రావు వైఎస్ఆర్సిపి నాయకులు ఎండి మతిన్ ఖాన్, కోడూరు శ్రీను, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పుట్టి నాగలక్ష్మికి కాంస్య పతకాలు

ప్రజాశక్తి-పెడన

విశ్రాంత ఉపాధ్యాయురాలు, రచయిత్రి పుట్టి నాగలక్ష్మికి రాష్ట్రస్థాయి స్టాంపుల ప్రదర్శనలో (ఎపిపిఇఎక్స్) మూడు కాంస్య పతకాలు లభించాయి. పెడన మండలం దావోజిపాలెం కు చెందిన నాగలక్ష్మి గుడివాడలో ఉపాధ్యాయునిగా పని చేశారు. ఈ నెల 23 నుండి 25 వరకు విశాఖపట్నంలో జరిగిన రాష్టస్థాయి స్టాంపుల ప్రదర్శనలోఈ పతకాలు లభించాయి. మహిళలను గురించిన ఎగ్జిబిట్‌కి పబ్లికేషన్స్ విభాగంలో 'స్టాంపుల్లో మహాత్ముడు' గ్రంథానికి వెబ్ మ్యాగజైన్ పబ్లికేషన్స్ విభాగంలో సంచిక వెబ్ మ్యాగజైన్ లో ప్రచురితమైన.. 'స్టాంపులలో మహిళా మూర్తులు' వ్యాసాలకు పతకాలు లభించాయి.

8న ఉత్సవ మిలాప్

గుడివాడ : ఈ నెల ఎనిమిదో తేదీన స్థానిక ఎన్జీవో హోంలో నిర్వహించే మాదిగ ఉద్యోగుల, బంధువుల ఉపకులాల 13వ ఐక్య సెమీ క్రిస్మస్ ఉత్సవ మిలాప్‌ను జయప్రదం చేయాలని నిర్వాహక కమిటీ సభ్యులు కంచర్ల సుధాకర్, కె.జె విక్టర్ పాల్ పేర్కొన్నారు. గురువారం స్థానిక గుడ్‌మెన్‌పేటలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఉత్సవ మిలాప్ కార్యక్రమానికి సంబంధించిన ప్రచురణ పత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు అత్తాటి సాల్మన్, మమిళ్ళ రాజేష్, తుళ్లురి ప్రశాంత్, పసలాది శేఖర్, అద్దంకి మునియ్య, కాటూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ వేడుకలను జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై సందేశాలు ఇచ్చారు. ఉయ్యూరు: ఎయిడ్స్ డే సందర్భంగా ఉయ్యూరు ప్రధాన సెంటర్లలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ యూనిట్ 2, రెడ్ రిబ్బన్ క్లబ్ విభాగాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఏజీ అండ్ ఎస్ జి సిద్ధార్థ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కె.శేఖర్‌బాబు, ఎం ఎల్ ఎస్ కుమారి, ఎండి నూర్ పర్యవేక్షించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి శ్రీరామ్, అధ్యాపకులు ఆర్వి శివరావు, వి గోపీచంద్, జి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీని నిర్వహించారు. మెడికల్ సూపరింటెండెంట్ ఇందిరాదేవి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పాండురంగారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **అవనిగడ్డ :** స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఆధ్వర్యంలో ఏడవ వార్డులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ డాక్టర్ డి నాగలక్ష్మి ర్యాలీని ప్రారంభించారు. వైద్యశాలలో ఐ సి టి సి సెంటర్ కౌన్సిలర్ పివి ఆంజనేయులు, చైల్డ్ ఫౌండ్ ఇండియా లింక్ వర్కర్ బి రాకేష్, వైద్యులు పాల్గొని హెచ్ఐవి ఎయిడ్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, పారామెడికల్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **ఉంగుటూరు :** ఉంగుటూరు మండలంలోని ఇందుపల్లిలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో శేషగిరిరావు, ఇందుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఇందుపల్లి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. తేలప్రోలు ఉషా రామా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. **మచిలీపట్నం అర్బన్ :** ఎయిడ్స్ వ్యాప్తి చెందకుండా ఉండాలంటే నివారణ ఒకటే మార్గం అని అడిషనల్ డిఎంహెచ్ఓ అంబటి వెంకటరావు అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నుండి రామానాయుడుపేట సెంటర్ వరకు గురువారం ఆసుపత్రి వర్గాల ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. మచిలీపట్నం జిల్లా ఆసుపత్రి సూపర్డెంట్ జయ కుమార్ డిస్ట్రిక్ట్ న్యూక్లియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుగోపాల్, ఏఆర్టి సెంటర్ మెడికల్ ఆఫీసర్ ఆదిత్యనాథ్, వాసుదేవరావు, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్, ఐ సి టి సి సిబ్బంది కళాజాత సిబ్బంది, ఏఎన్ఎంలు ఆశ వర్కర్ లో నర్సింగ్ విద్యార్థులు, టీబి ఆసుపత్రి సిబ్బంది, లేప్రసి ఆసుపత్రి సిబ్బంది, నోబుల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక నోబుల్ కాలేజీలో ఎయిడ్స్ ప్రాణాంతకం అనే అంశంపై వ్యాస రచన పోటీ నిర్వహించారు.

మచిలీపట్నంలో

ముగిసిన సుబ్రహ్మణ్యస్వామి షష్టి మహోత్సవాలు

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి మార్గశిర షష్ఠి మహోత్సవాలు బుధవారం రాత్రి నిర్వహించిన శ్రీ స్వామి వారి ద్వాదశ ప్రదక్షిణలు, పుష్ప శయ్యాలంకత పర్యంక సేవ కార్యక్రమాలతో ముగిశాయి. చివర రోజైన బుధవారం రాత్రి శ్రీ స్వామివారి ద్వాదశ ప్రదక్షిణలు మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో సందడిగా సాగింది. శ్రీ స్వామివారి పవళింపు సేవ పూజలు ఆలయ ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ, కొమ్మూరు ఫణి కుమార్ శర్మల బ్రహ్మత్వంలో అర్చకులు నిర్వహించారు. అనంతరం శ్రీ స్వామివారి పుష్ప శయ్యాలంకృత పర్యంక సేవ పూజలు శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బి.సత్యనారాయణ, ఆలయ అధికారులు టి.వెంకటేశ్వరరావు, టి.చెన్నకేశవ, పి.నాగరాజు, అధికారులు, సిబ్బంది, అర్చకులు కొమ్మూరు ఫణి శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ, సతీష్ శర్మ, ఫణి శర్మ, విరూప్ శర్మ, మణిదీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

వైసిపిది విధ్వంసకర పాలన : బోడే

ప్రజాశక్తి-పెనమలూరు : వైసీపీ విధ్వంసకర పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా శుక్రవారం నుంచి ప్రారంభించనున్న నేపథ్యంలో గురువారం పోరంకిలోని టీడీపీ కార్యాలయంలో పెనమలూరు నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. టీడీపీ నాయకులు అనుమోలు ప్రభాకరరావు, కోయ ఆనంద్ ప్రసాద్, దోనేపూడి రవికిరణ్, అనంతనేని ఆజాద్, దొంతగాని పుల్లేశ్వరరావు, తుమ్మల రాంకుమార్, జంపాన గురునాధరావు, వెనిగళ్ళ కుటుంబరావు పాల్గొన్నారు.

సిఎం సభను అడ్డుకుంటాం : రావి

గుడివాడ : గుడివాడలో ఈనెల 21న సిఎం జగన్ హాజరయ్యే సభ జరగకుండా టిడ్కో లబ్దిదారులతో కలిసి అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే రావి వెకంటేశ్వరరావు హెచ్చరించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత కొన్ని రోజులుగా గుడివాడ శాసనసభ్యులు కొడాలి నాని ప్రజలకు అసత్యాలు చెబుతున్నారని పేర్కొన్నారు. గుడివాడలో ఎన్‌టిఆర్ కాలనీ, బిల్లపాడు కాలనీకి భూమి సేకరించిందని తన తండ్రి రావి శోభనాద్రి చౌదరి అని తెలిపారు. పంపుల చెరువుకు నిధులు తీసుకొచ్చి అక్కడ శాశ్వత మంచి నీరు చేరువు ఏర్పాటు చేసింది తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే జరిగిందని గుర్తుచేశారు. టిడ్కో గృహాలకు 8312 మంది లబ్దిదారులను ఎంపిక టిడిపి ప్రభుత్వ హయాంలోనే జరిగిందన్నారు. 80 ఎకరాల్లో 3కిలో మీటర్లు మట్టి ఫిల్లింగ్ కోసం రూ.25కోట్లు కొడాలి నాని బినామీ పేర్లుతో దోచుకున్నారన్నారు.

దళారుల ప్రమేయం లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరగాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

దళారుల ప్రమేయం లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిగేలా చర్యలు తీసుకోవాలని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ కోరారు. గురువారం సాయంత్రం మచిలీపట్నం మండలం సుల్తానగరం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రం పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ పూర్తి పారదర్శకం గా దళారులతో ప్రమేయం లేని విధంగా జరుగుతున్న ధాన్యం కొనుగోలు పక్రియ పై లోటు పాట్లపై ఆరా తీశారు.

జాబ్ ఆన్ ట్రైనింగ్ పోగ్రాం ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్స్ చదువుతున్న విద్యార్థులకు ఆన్ ద జాబ్ ట్రైనింగ్ పోగ్రాం గురువారం నుండి ప్రారంభించారు. మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులు ఏ అండ్ టి కోర్సులకు సంబంధించి సిఇటి విద్యార్థులకు అవనిగడ్డ ఎస్‌టిఒ, ఎంపిడిఒ, ఏ అండ్ టి విద్యార్థులకు తహశీల్దార్, గృహ నిర్మాణశాఖ కార్యాలయంలో శిక్షణ పొందనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ దుర్గా రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 రోజులపాటు ట్రైనింగ్ ఉంటుందన్నారు. విద్యార్థులకు వివిధ అంశాలపై ఆఫీసులో ట్రైనింగు ఇస్తారన్నారు. వీరికి కోఆర్డినేటర్లుగా ఏ అండ్ టీ గ్రూపుకి అన్నపరెడ్డి శ్రీనివాసరావు, దుడ్డు కృష్ణారావు, సిటి గ్రూప్‌కి సింగం దిలీప్ కుమార్, ఐ రవిశంకర్ పర్యవేక్షిస్తారని తెలిపారు.

నిబంధనలు పాటించకుంటే చర్యలు : ఎస్ఐ

ప్రజాశక్తి-ఘంటసాల

ఘంటసాల మండలంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న వ్యాపారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఘంటసాల ఎస్ఐ కుడిపూడి శ్రీనివాసు తెలిపారు. ఘంటసాల పోలీసు స్టేషన్ ప్రాంగణంలో వ్యాపారులు, ప్రజలతో గురువారం ఆయన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. షాపుల ముందు రోడ్లపై వాహనాలు నిలపడంతో తీవ్రమైన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోందన్నారు. పోలీసులు వారు సూచించిన ప్రాంతాల్లోనే వాహనాలు పార్కింగ్ చేయాలని నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పబోవన్నారు. సోషల్ మీడియాలో వచ్చే లోన్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాపారస్తులు, పోలీసు సిబ్బంది, యువత, డ్రైవర్లు పాల్గొన్నారు.

సస్పెన్షన్ ఎత్తివేత

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్

స్థానిక శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో అవినీతి ఆరోపణలతో ఫిబ్రవరి 14న సస్పెన్షన్ గురైన ప్రధాన అర్చకుడు మారేపల్లి సీతారామానుజాచార్యులును గురువారం విధుల్లోకి తీసుకున్నట్లు దేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కూచిపూడి శ్రీనివాస్ తెలిపారు. 10 నెలల తర్వాత సస్పెన్షన్ ఎత్తివేస్తూ పై అధికారులు ఆదేశాలు జారీ చేయటంతో ప్రధాన అర్చకుడుని విధుల్లోకి తీసుకున్నట్లు ఈవో తెలిపారు.

ఆర్థిక సాయం

ప్రజాశక్తి- పెడన

పెడన పట్టణం 23 వ వార్డుకు చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ కార్యకర్త పింజల నాగ మోహనరావు ఇటీవల మృతి చెందారు. ఆయన కుటుంబానికి రాష్ట్ర బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని ఆయన భార్య నాగలక్ష్మికి అందించారు. కుటుంబానికి టిడిపి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని సందర్భంగా పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు యక్కల శ్యామలయ్య,బొడ్డు దీక్ష, బొడ్డు ఆనందరావు, బూసం ఆనందరావు, నటకేశ్వరరావు,జగన్,ఆనందరావు బొడ్డు, హేము బూసమ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపి, ఎంఎల్ఎల రాక

ప్రజాశక్తి-పెదపారుపూడి

పెదపారుపూడి మండలంలో శుక్రవారంనాడు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ పర్యటిస్తారనిఎంపీపీ గోగం సురేష్, వైసిపి సీనియర్ నాయకులు గోళ్ళ సోమేశ్వరరావు తెలిపారు. మండలంలోని ఎలమర్రు, వెంట్రప్రగడ, సోమవారపాడు తదితర గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు ఉంటాయని తెలిపారు.

నిత్యావసర వస్తువులు అందజేత

ప్రజాశక్తి-చల్లపల్లి

స్థానిక నిమ్మల తోట వాస్తవ్యులు ముప్పిరిశెట్టి రాంబాబు కుమారుడు ధనుష్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక పార్వతమ్మ తోటలోని ఆదరణ వృద్ధాశ్రమంలో రూ.3000 విలువగల నిత్యావసర సరుకులు గురువారం పంపిణీ చేశారు. ఆశ్రమ మేనేజర్ అపర్ణ కృతజ్ఞతలు తెలిపారు.

చరిత్రకు సాక్ష్యాలు ఛాయాచిత్రాలు

ఘనంగా వరల్డ్ పిక్టోరియల్ ఫొటోగ్రఫి డే వేడుకలు

ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న ఎమ్మెల్యే గద్దె

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: గతంలో శాసనాలు చరిత్రకు సాక్ష్యాలు అయితే ఇప్పుడు ఫొటోలే సాక్ష్యాలు అని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. మొగల్రాజపురంలోని ది కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ అండ్ అమరావతి ఆవరణలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రియేటివిటి అండ్ కల్చరల్ కమిషన్, ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫిక్ కౌన్సిల్ (న్యూఢిల్లీ), ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో 130వ వరల్డ్ పిక్టోరియల్ ఫొటోగ్రఫీ డే వేడుకలు గురువారం జరిగాయి. ఈ సందర్భంగా శాసనసభ మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఛాయా చిత్ర ప్రదర్శనలోని చిత్రాలు సందర్శకులతో మాట్లాడాయన్నారు. ఎప్పుడో గడిచిపోయిన క్షణాలను ఎప్పటికి సజీవంగా మన ముందు ఉంచేవి ఫొటోలేనన్నారు. ఆంధ్రప్రదేశ్ మద్య విమోచన ప్రచార కమిటీ ఛైర్మన్ వి.లక్ష్మణరెడ్డి మాట్లాడూతూ 1839 తర్వాత కెమెరా అందుబాటులోకి వచ్చిన తర్వాత ఫొటోగ్రాఫర్లు ప్రజల జీవన విధానాన్ని అధ్యయనం చేసి మంచి చిత్రాలను ప్రజలకు అందచేస్తున్నారని చెప్పారు. ఫోటోగ్రఫి అకాడమీ ఆఫ్ ఇండియా ప్రధాన కార్యదర్శి టి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కళాత్మక ఛాయా చిత్రాల్లో భారతీయులే అగ్రస్థానమన్నారు. ఫొటోగ్రాపర్లల్లోని ప్రతిభను వెలికితీయడానికి తమ అకాడమీ ఆధ్వర్యంలో చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. సభకు ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ కార్యదర్శి గోళ్ల నారాయణరావు అధ్యక్షత వహించారు. ప్లీచ్ ఇండియా ఫౌండేషన్, కల్చరల్ సెంటర్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి పాల్గొన్నారు. కళాత్మక ఛాయాచిత్ర ప్రదర్శనలో భారతీయులదే అగ్రస్థానం పేరుతో ముద్రించిన కరపత్రాన్ని అతిధులు ఆవిష్కరించారు. దేశంలోని ఎనిమిది రాష్ట్రాలకు చెందిన ఫోటోగ్రాపర్లు తీసిన చిత్రాలతో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది.

రాష్ట్రస్థాయి పోటీలకు హిందూ హైస్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలకు ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీనివాసరావు గురువారం తెలిపారు. డిసెంబర్ నెలలో వివిధ జిల్లాల్లో జరిగే అంతర జిల్లాల చాంపియన్ షిప్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కష్ణా జిల్లా జట్టుకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ నెల 4 నుంచి 6 వరకు రేణిగుంటలో జరిగే అండర్-19 రెజ్లింగ్ పోటీలకు ఎస్.శ్రీను, షేక్ అబ్దుల్ సలాం, సిహెచ్ తేజా మణికంఠ, ఎం.లక్ష్మి నారాయణ, ఎస్.అశోక్‌కుమార్ ఎంపికయ్యారన్నారు. ఈ నెల 17నుంచి శ్రీకాకుళంలో జరిగే అండర్-17 హ్యాండ్ బాల్ పోటీలకు ఎన్.జై విజయ్‌కుమార్, ఎస్.కె.అల్తాఫ్, బి.పుష్ప, కె.వరలక్ష్మి, వి.గీతశ్రీ ఎంపికయ్యారు. 27 నుంచి 29 వరకు అనంతపురం జిల్లా కదిరిలో జరిగే అండర్-14 హ్యాండ్ బాల్ పోటీలకు ఎం.మాధురి, టి.జస్వంత్‌లు ఎంపికయ్యారు. ఈ నెల 9 నుంచి 11 వరకు కర్నూల్ జిల్లా ఆత్మకూరులో జరిగే జూనియర్ అంతర జిల్లాల ఖోఖో పోటీల్లో పాల్గొనే ఉమ్మడి కష్ణా జిల్లా జట్టుకు జి.బిళ్ల హరిసాయిబాబు, గంటా మోనికా ఎంపికయ్యారని తెలిపారు. క్రీడాకారులను, వ్యాయమ ఉపాధ్యాయులు ఎస్.లక్ష్మి, సత్యప్రసాద్‌లను కరస్పాండెంట్ గోపిసెట్టి మల్లయ్య, కార్యదర్శి కెఎల్‌వి మోహనరావు, కోశాధికారి జి.బాబా విజయ్‌కుమార్ అభినందించారు.

నేటి నుండి ఇగ్నో పరీక్షలు

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) నిర్వహించే డిసెంబర్ 2022 టర్మ్ ఎండ్ పరీక్షలు ఈ నెల 2వ తేదీ నుండి 2023 జనవరి 9 వరకు జరుగుతాయని ఇగ్నో ప్రాంతీయ కేంద్రం ఇంచార్జ్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ కె.సుమలత గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాంతీయ కేంద్రం పరిధిలో విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూల్, ఆదోని మరియు అనంతపురంలలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులకు హాల్ టికెట్స్‌ను వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామన్నారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 0866-2565253కు సంప్రదించవచ్చన్నారు.

'పశ్చిమ'లో ఏం అభివృద్ధి చేశారు? : కొట్టేటి

ప్రజాశక్తి-విజయవాడ: పశ్చిమ నియోజకవర్గంలో గత మూడున్నర సంవత్సరాల కాలంలో ఏ అభివద్ధి జరిగిందో వెల్లంపల్లి శ్రీనివాసరావు నియోజకవర్గ ప్రజలకు వెల్లడించాలని టిడిపి పార్లమెంట్ కార్యదర్శి కొట్టేటి హనుమంతరావు డిమండ్ చేశారు. టిడిపి నాయకులు కేశినేని శివనాథ (చిన్ని) కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లోకేష్ గురించి, ఆయన చేసే పాదయాత్ర గురుంచి మాట్లాడే అర్హత ఎమ్మెల్యే వెల్లంపల్లికి లేదన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయలేని ఎమ్మెల్యే వెల్లంపల్లి చెప్పే మాటలు ప్రజలు వినే పరిస్థితి లేదన్నారు. గడప గడప కార్యక్రమంలో స్థానికలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేక పారిపోతున్నారన్నారు. ఈ సమావేశంలో నగర మైనారిటీ అర్బన్ మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.

45వ డివిజన్లో అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: మొబైల్ అన్న క్యాంటీన్‌లు పేదలకు ఎంతో ఉపయోగకరమని టిడిపి నాయకులు నాగుల్‌మీరా అన్నారు. టిడిపి నాయకులు కేశినేని శివనాథ్, బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా ఆధ్వర్యంలో నడుస్తున్న మొబైల్ అన్నక్యాంటీన్ గురువారం 45వ డివిజన్‌లోని వీఎం రంగా జంక్షన్ (సితార సెంటర్)లో తుపాకుల రమణమ్మ, పేరం సత్యనారాయణ పర్యవేక్షణలో నిర్వహించారు. యువ నాయకులు కాండ్రేగుల అన్న క్యాంటీన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఏడుకొండలు, మాజీ కార్పోరేటర్ నాగేశ్వరావు, రమణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కథా సాహిత్యానికి చుక్కాని గురజాడ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కథా సాహిత్యానికి చుక్కాని వంటివారు గురజాడ అని పలువురు వక్తలు అన్నారు. ఆంధ్ర ఆర్ట్స్ అకాడమి, ఫోటో ఇండియా, కల్చరల్ సెంటర్ ఆఫ్ విజయవాడ అండ్ అమరావతి సంయుక్తంగా పసివాడని సాహిత్యం - గురజాడ కథాజరి, ప్రకాశిక రెండవ వార్షికోత్సవ వేడుకలు గురువారం సాయంత్రం మొగల్‌రాజపురంలోని కల్చరల్ సెంటర్‌లో జరిగాయి. ఈసందర్భంగా ప్రదాన వక్తగా పాల్గొన్న మాజీ శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ కవితా సంపుటాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజ పురోగతికి దోహదపడే సాహిత్యాన్ని గురజాడ అందించారన్నారు. ప్రకాశిక అనే మాస పత్రిక ద్వారా ఆయన భాషా సాహిత్యానికి ఎనలేని సేవ చేశారని అన్నారు. కల్చరల్ సెంటర్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి మాట్లాడుతూ మూఢనమ్మకాలను పారద్రోలి, సంస్కరణలు చేపట్టిన గురజాడ ఈయూగపు మహాపురుషుడు అన్నారు. కథలు, నాటకాలు, కవితలకు ఆధునిక భావజాలాన్ని జొప్పించిన మహాకవి గురజాడ అన్నారు. ఆయనదిద్దుబాటు కథ కన్యాశుల్కం ఇప్పటికీ స్ఫూర్తిని కలిగిస్తూనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గోళ్ల నారాయణరావు, డాక్టర్ గుమ్మా సాంబశివరావు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

23 నుంచి నేరేడ్కో ప్రాపర్టీ షో

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: నిర్మాణ రంగం మెల్లగా పుంజుకుంటున్న తరుణంలో నేరేడ్కో ప్రాపర్టీ షో నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ అన్నారు. నేరేడ్కో 9వ ప్రాపర్టీ షో సందర్భంగా మినర్వా గ్రాండ్ హోటల్‌లో భారీ కర్టెన్ రైజర్ కార్యక్రమం గురువారం జరిగింది. నేరేడ్కో విజయవాడ విభాగ అధ్యక్షులు బి.అమర్నాథ్, ప్రధాన కార్యదర్శి జి.హరిప్రసాదరెడ్డి ప్రాపర్టీ షో పరిచయ ప్రసంగాలు చేశారు. డిసెంబరు 23, 24, 25 తేదిల్లో విజయవాడ శేషశాయి కల్యాణమండపంలో జరగనున్న ప్రాపర్టీ షోను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడ్కో విజయవాడ ప్రముఖులు గద్దె రాజలింగం, వైస్ ప్రెసిడెంట్లు సిహెచ్.వెంకటేశ్వర్లు, జి.సుధీర్, ట్రెజరర్ కె.రత్నకుమార్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ఆధారిత దహన వాటిక ప్రారంభం

ప్రజాశక్తి-భవానీపురం: పశ్చిమ నియోజకవర్గంలోని విద్యాధరపురంలోని హిందూ శ్మశాన వాటికలో రూ. 1.30 కోట్ల వ్యయంతో గ్యాస్ ఆధారిత దహన వాటికను ఏర్పాటు చేసినట్లు నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి తెలిపారు. 38వ డివిజన్ కార్పొరేటర్ రహంతున్నీసాతో కలిసి గురువారం మేయర భాగ్యలక్ష్మి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కాలుష్య రహిత గ్యాస్ ఆధారిత దహన వాటికను నగర వాసులు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రహంతున్నీసా, కార్పొరేటర్లు గుడివాడ నరేంద్ర రాఘవ, మైలవరపు రత్నకుమారి, పడిగపాటి చైతన్య రెడ్డి, స్థానిక నాయకులు మైలవరపు దుర్గారావు, పోతిరెడ్డి సుబ్బారెడ్డి, బొమ్ము మధు, షరీఫ్ పాల్గొన్నారు.

శాప్ చెస్ లీగ్ బ్రోచర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 4న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగే చెస్ లీగ్‌కు రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ ఛైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణుని చెస్ అసోసియేషన్ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు ఆంధ్రప్రభ కాలనీలోని జనహిత సదనములో ఆయనను గురువారం కలిశారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో మల్లాది విష్ణు కాసేపు చదరంగం ఆడారు. మేథోశక్తిని పెంపొందించే గొప్ప క్రీడ చందరంగం అని పేర్కొన్నారు. అనంతరం ఆయన చేతులమీదుగా బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉమ్మడి కష్ణా జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి ఎం.రాజీవ్, జిల్లా ఆర్బిటర్ ఎన్.సాహితి ఉన్నారు.

వికలాంగులకు ఉపకరణాల పంపిణీ

వికలాంగులకు ఆత్మస్థైర్యం నింపేలా సిఎం జగన్మోహన్ రెడ్డి నేతత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా డివిజన్లలో పర్యటించిన ఎమ్మెల్యేని ఉపకరణాల కోసం పలువురు వికలాంగులు విన్నవించారు. దీనికి స్పందించిన ఆయన ఉన్నతాధికారులతో మాట్లాడి ఐదుగురికి మూడు చక్రాల సైకిళ్లు, మరో ఐదుగురికి వీల్ ఛైర్లు, ఎనిమిది మందికి చెవిటి మిషన్లు మంజూరు చేయించారు. గురువారం వాటిని వికలాంగులకు అందజేశారు.

263 మందికి ఇళ్లపట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి: మక్కపేట గ్రామంలో 263 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అలాగే నాడునేడులో భాగంగా జడ్పీ పాఠశాలలో రూ.43 లక్షల వ్యయంతో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సామినేని ఉదయభాను మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సహకారం చేయడమే లక్ష్యంగా సిఎం జగన్ పని చేస్తున్నారన్నారు. నాడునేడు ద్వారా విద్యా రంగానికి పెద్దపీట వేస్తూ పాఠశాలల రూపురేఖలు మారుస్తున్నారన్నారు.

ప్రొగ్రెసివ్ ఫ్రంట్‌ను గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ: ఈ నెల 4న జరిగే సొసైటీ బ్యాంక్ ఎన్నికల్లో సిఐటియు, ఎఐటియుసి, యుటిఎఫ్, ఎస్‌టియు, ఇతర కార్మిక సంఘాలు బలపరిచిన "ప్రొగ్రెసివ్ ఫ్రంట్" ప్యానల్‌ను గెలిపించినట్లయితే ఆవ్కాస్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కూడా ఎన్ఎంఆర్ కార్మికుల మాదిరిగా లోను సదుపాయం కల్పించడం జరుగుతుందని వెహికల్ డిపో మోటార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డిపో కార్యదర్శి డి వెంకటేశ్వరరావు అన్నారు. సొసైటీ ఎన్నికల ప్రచారం గురువారం వెహికల్ డిపోలో జరిగింది. కరపత్రాలను పంపిణీ చేస్తూ విస్తృతంగా కార్మికుల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల హక్కులు, వారి సంక్షేమం కోసం పని చేసే ప్రొగ్రెసివ్ ఫ్రంట్ విజయానికి కార్మికవర్గం అండగా నిలవాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల హక్కుల పరిరక్షణకు ప్రొగ్రెసివ్ ఫ్రంట్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ సుబ్బారావు, డి ఏడు కొండలు, కరీము, వెంకట్రావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.